రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM
విలేఖరులు కావలెను
అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు ;
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్

RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 45 | మంగళవారం 11 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 45 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 11 TUESDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00

## రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు మహర్దశ, రైతన్నలకు మంచి రోజులు

**99 సాగునీటి పనులకు గాను 37.63 కోట్లు మంజూరు టెండర్ల ప్రక్రియ పూర్తి అవ్వగానే పనులు మొదలు.**

**8 నెలల్లో పాలకొల్లు నియోజకవర్గంలో రైతాంగానికి అవసరమైన పనులకు రూ 80 కోట్లు మంజూరు.**

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ...**



పాలకొల్లు మార్చి , 10 : నియోజక వర్గానికి 99 పనులకు రూ 37.63 కోట్లు మంజూరయ్యాయని టెండర్ల ప్రక్రియ పూర్తవగానే పనులు మొదలు పెడతామని,8 నెలల్లో పాలకొల్లు రైతాంగం పనులకు రూ 80 కోట్లు మంజూరు అయ్యాయని రైతన్నలకు మంచి రోజులు రాబోతున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం మంత్రి కార్యాల యంలో సాగునీటి పథకాలుపై పాత్రికేయుల సమావేశాన్ని మంత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు,రైతాంగానికి అవసరమైన పనులకు మంచి రోజులు రాబోతున్నాయని మంత్రి తెలిపారు.ఇప్పటికే నియోజకవర్గం అంతటా పంట కాలువలు,మురుగు కాలువలు,గోదావరి ఏట గట్టులపై పలుపనులు జరుగుతున్నాయన్నారు.మరి కొన్నింటికి టెండర్లు పిలవబోతున్నామని,ప్రక్రియ పూర్తవగానే పనులు మొదలు పెడతామన్నారు. పట్టణంలో దమయపర్తి డ్రైన్ వలన వర్షం వస్తే పది వార్డులు ముప్పున బారిన పడుతున్నాయని,గత ప్రభుత్వంలో రూ 7.50 కోట్లు నిధులు ఉన్నను కేవలం 1 కోటి రూపాయలు మాత్రమే పనులు జరిగాయని,మిగిలిన నిధులు కాలపరిమితి అయి వృధా చేసారని అన్నారు.పూర్తి స్థాయిలో పనులు చేపట్టుటకు రూ 14.03 కోట్ల రూపాయలు మంజూరు చేసామని టెండర్ల పక్రియ పూర్తవుగానే పనులు మొదలుపెట్టి పాలకొల్లు పట్టణంలో పదివార్డులు ప్రజలకు ముంపున భారీ పడకుండా చూస్తామని మంత్రి రామానాయుడు అన్నారు.పాత్రికేయుల సమావేశంలో నాయకులు గండేటి వెంకటేశ్వ రరావు ,పెచ్చెట్టి బాబు,కోడి విజయభాస్కర్ ఉన్నమట్ల ప్రేమకుమార్, మామిడిశెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఆరమిల్లి రామశ్రీనివాసు, టిడిపి, బిజెపి,జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అభివృద్ధే చంద్రబాబు శ్వాస... అభిలాష

**అమరావతి,:** బీసీలే శ్వాస... వారి సంక్షేమమే ధ్యాస... వారి అభివృద్ధే ఆశ... ఇదే చంద్రబాబునాయుడు అభిలాష అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా బీసీల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. సోమవారం బడ్జెట్ పై చర్చ సందర్భంగా అసెంబ్లీలో మంత్రి సవిత మాట్లాడారు. తమది బీసీల పక్షపాతి ప్రభుత్వ మన్నారు. బీసీల అభివృద్ధికి కోసం గతంలో ఎన్నడూ లేనంతగా ప్రస్తుత బడ్జెట్ లో అత్యధికంగా రూ.33,878.45 కోట్ల నిధులు కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకి, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ధన్యవాదాలు తెలిపారు. చేపలు ఇవ్వడం కాదు...చేపలు ఎలా పట్టాలో నేర్వాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. దీనిలో భాగంగానే బీసీ కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కోసం ఆర్థిక సాయమందిస్తున్నామన్నారు. స్వయం ఉపాధి పథకాల అమలు చేస్తున్నామన్నారు. మినీ డెయిరీలు, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లు, జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓబీఎంఎంఎస్ ద్వారా మేదర, కుమ్మరి/శాలివాహన కుల వృత్తులకు చెందిన వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్నామన్నారు. సముద్రంలో చేపల వేట విరామ సమయంలో రూ.20,000 లు ఆర్థిక సహాయం అందజేయబోతున్నామన్నారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

**బీసీలకు టీడీపీతోనే రాజకీయ ప్రాధాన్యం:** సమాజానికి బీసీలు వెన్నెముక లాంటి వారని సీఎం చంద్రబాబు నాయుడు భావన అని అన్నారు. వెనుకబడిన తరగతులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేస్తూ, పెద్దపీట వేస్తున్నారన్నారు. తన కేబినెట్ 8 మంది బీసీలను మంత్రులుగా నియమించారన్నారు. సీఎస్ సహా పలు కీలక పోస్టుల్లోనూ బీసీలకు ప్రాధాన్యమిచ్చారన్నారు. చట్టసభలలో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రప్రభుత్వ తదుపరి చర్యకు సిఫార్సు చేశామన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు



కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. స్థానిక సంస్థల్లో కూడా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**బీసీ బిడ్డల విద్యకు ప్రాధాన్యం:**

బీసీ బిడ్డల విద్య కోసం అధిక ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేశామన్నారు. సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి వచ్చే విద్యా సంవత్సరం నుంచి సన్న బియ్యం వినియోగించనున్నామన్నారు. బీసీ హాస్టళ్లలో ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. గతేడాది 25 ఎంజేపీ స్కూళ్లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేశామన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ఎంజేపీ స్కూల్లో విద్య నందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం చెల్లించకుండా మిగిల్చిన డైట్ ఛార్జీలను (రూ.76.38 కోట్లను) మా ప్రభుత్వం చెల్లించింది. వసతి గృహాల్లో ఎఫ్.ఆర్.ఎస్.(ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్) అటెండెన్స్ విధానాన్ని ప్రవేశ పెట్టామన్నారు. వసతి గృహాల భవనాల్లో మరమ్మతులకు రూ.13.10 కోట్లు మంజూరు చేశామన్నారు. 56 మంది ఎమ్మెల్యేలు సొంత నిధులు వెచ్చించి తమ నియోజక వర్గాల్లోని బీసీ హాస్టళ్లను మరమ్మతులు చేసినందుకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. విజయనగరం, కర్నూలు ఎంపీలు రూ.కోటి చొప్పున ఎంపీ ల్యాడ్స్ నుంచి హాస్టళ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేశారన్నారు. వసతి గృహాల్లోని పిల్లల మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహద పడేలా స్పోర్ట్స్ మెటీరియల్ అందజేయబోతున్నామన్నారు.

**బీసీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్:**

త్వరలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ కోచింగ్ నిర్వహించినట్లు మంత్రి సవిత వెల్లడించారు. మహిళలు, ఇతరుల కోసం కూడా ఆన్ లైన్ ద్వారా ఉచిత డీఎస్సీ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సివిల్ సర్వీసెస్ సిద్ధమయ్యే బీసీ అభ్యర్థులకు కూడా ఉచిత శిక్షణ అందజేస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

**క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీల ఏర్పాటు:**

ముందు చూపుతో బ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీని సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారని, ప్రస్తుతం ఆ సొసైటీ రూ.200 కోట్ల టర్నోవర్ తో కార్యకలాపాలు సాగిస్తోందని మంత్రి తెలిపారు. బ్రాహ్మణ క్రెడిట్ సొసైటీ తరహాలో ఆర్యవైశ్య, క్షత్రియ, కమ్మ, రెడ్డి సామాజిక వర్గాల కోసం కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు ఏర్పాటు చేయనున్నామన్నారు.

**బడుగులకు ఎమ్మెల్సీల పదవులపై కేటాయింపు మంత్రి హర్షం:**

5 ఎమ్మెల్సీ స్థానాల్లో టీడీపీకి దక్కిన మూడు ఎమ్మెల్సీలనూ బడుగులకు కేటాయించడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు చెందిన బీటీ నాయుడు, బీదా రవిచంద్రతో పాటు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కావలి గ్రీష్మకు ఎమ్మెల్సీలుగా ఇచ్చినందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సీఎం చంద్రబాబునాయుడుకు ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందని మంత్రి సవిత తెలిపారు.

## పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా... వర్మ వ్యవహారం టీడీపీ అంతర్గత అంశం: నాదెండ్ల మనోహర్

**ఎమ్మెల్సీ టికెట్ల కేటాయింపులో వర్మకు నిరాశ**

**వర్మ చాలా సీనియర్ రాజకీయవేత్త అన్న నాదెండ్ల**

**గత ఎన్నికల్లో పవన్ కు ఎంతో సహకరించారని వెల్లడి**

**ఆయనంటే తమకు గౌరవం ఉందని స్పష్టీకరణ**

**వర్మకు చెక్ పెట్టేందుకు దొరబాబును పార్టీలోకి తీసుకున్నారన్న వాదన నిజం కాదని వివరణ**



అమరావతి: పిఠాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు ఎమ్మెల్సీ టికెట్ దక్కకపోవడం చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, జనసేన పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వర్మ గారు చాలా సీనియర్ రాజకీయవేత్త అని వెల్లడించారు. ఆయన కూడా సుదీర్ఘమైన రాజకీయ ప్రయాణం చేశారని, గతంలో ఎన్నో ఇబ్బందులు పడిన విషయం మనందరం చూశామని వివరించారు. అయితే, పదవులు ఎవరికి కేటాయిస్తారనేది ఆయా పార్టీల అధిష్ఠానాలు నిర్ణయం తీసుకుంటాయని నాదెండ్ల స్పష్టం చేశారు. వర్మ విషయం కూడా టీడీపీ అంతర్గత వ్యవహారమని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఆయన పవన్ కల్యాణ్ కు ఎంతో సహకరించారని... ఆయనపై తమకు గౌరవం ఉందని, ఆయనకు సముచిత గౌరవం దక్కాలని కోరుకుంటున్నామని తెలిపారు. పవన్ కల్యాణ్ కూడా... అవకాశం ఉంటే తాను పదవి తీసుకోకుండా ఇతరులకు పదవిని ఇచ్చే వ్యక్తి అని నాదెండ్ల కొనియాడారు. ఇక పెండెం దొరబాబు ఇటీవల జనసేనలో చేరడంపై ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు నాదెండ్ల ఆసక్తికర సమాధానం ఇచ్చారు. వర్మకు చెక్ పెట్టడానికే దొరబాబును పార్టీలోకి ఆహ్వానించారా? అని ఆ రిపోర్టర్ ప్రశ్నించగా... అలాంటిదేమీ లేదని నాదెండ్ల మనోహర్ బదులిచ్చారు. “దొరబాబు గారు ఎన్నికల ముందే పార్టీలోకి వద్దామని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల రాలేకపోయారు. ఆయన మా కుటుంబంలో ఒకరిగా ఉండే వ్యక్తి... ఎంతో సౌమ్యుడు.... అటువంటి ఆలోచనలేవీ లేవు... చెక్ పెట్టాల్సినంత అవసరం ఏముంది? ఇది పవన్ కల్యాణ్ గారి నియోజకవర్గం... ఇక్కడ ఎవరికి చెక్ పెడతామండీ? కంప్లీట్ గా పిఠాపురం అనేది పవన్ కల్యాణ్ అడ్డా... ఇక దాని గురించి ఆలోచించాల్సిన అవసరంలేదు” అని నాదెండ్ల వివరించారు.

## మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- నారా లోకేశ్ చొరవతో మంగళగిరికి రెండు ఎలక్ట్రిక్ బస్సులు
- సీఎస్ఆర్ నిధుల కింద బస్సులు అందించిన మేఘా ఇంజినీరింగ్
- ఎయిమ్స్ కు ఒకటి, లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరొకటి



మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు ఉండవల్లి నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పిటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేశ్ దృష్టికి వచ్చింది. సీఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాల్సిందిగా మేఘా ఇంజనీరింగ్ , ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను మంత్రి లోకేశ్ అభ్యర్థించారు. లోకేశ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన MEIL ఫౌండేషన్ రూ.2.4 కోట్ల విలువైన రెండు అత్యాధునిక Olectra 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది. ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డీజీపీ ఆఫీసు మీదుగా ఎయిమ్స్ కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్ కు వెళ్లే బస్సు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు... పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిస్తుంది. ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో సింగిల్ ఛార్జింగ్ తో 150 కి.మీ. వరకు నడుస్తుంది. ఈ బస్సులు డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్ , రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ , రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో భద్రతా ప్రమాణాలు కలిగి ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ప్రదీప్, ఎయిమ్స్ డైరక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ. కోటిరెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆ మాట మాత్రం అడగొద్దు: నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ : ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి పేదల అవసరాలకు వినియోగించడమే ప్రభుత్వం దార్శనికత అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని కోరవద్దని ఆయన పరిశ్రమ వర్గాలకు సూచించారు. అలా తగ్గిస్తే మరింత తగ్గించమని కోర తారని, ఇది మనుషుల తత్వమని ఆసక్తి కర వ్యాఖ్యలు చేశారు. కాబట్టి పన్నులు తగ్గిం చాలని కోరవద్దని ఆయన అన్నారు.పేదల సంక్షేమం కోసం పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరమని వ్యాఖ్యా నించారు. పన్నులు తగ్గించాలని తాము ప్రయత్నిస్తున్నప్పటికీ సాధ్యం కావడం లేదని తెలిపారు. పన్నులు తగ్గిస్తే సంక్షేమ పథకాలు అందించడం ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలో తొమ్మిది శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు. లాజిస్టిక్స్ ఖర్చు చైనాలో 8 శాతం కాగా, అమెరికా, ఐరోపా దేశాల్లో 12 శాతంగా ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చని వ్యాఖ్యానించారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సి ఉందని ఆయన అన్నారు.

## హయగ్రీవ సంస్థకు భూకేటాయింపులపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

అమరావతి: విశాఖపట్నంలోని హయగ్రీవ సంస్థకు భూముల కేటాయింపునకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సంస్థకు చేసిన భూకేటాయింపులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. హయగ్రీవ ఫార్మ్స్ అండ్ డెవలపర్స్‌కు 12.41 ఎకరాల భూములను కేటాయించగా, దీనిని రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సంస్థ నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. వెంటనే భూములను స్వాధీనం చేసుకోవాలంటూ జిల్లా కలెక్టర్‌కు సీసీఎల్ఏ ఉత్తర్వులు జారీ చేసింది. 2008లో హయగ్రీవ సంస్థకు ప్రభుత్వం భూములను కేటాయించింది. వృద్ధులకు, అనాథలకు కాటేజీల నిర్మాణం కోసం దీనిని కేటాయించింది. పదిహేనేళ్లుగా ఈ ప్రాజెక్టు ముందుకు కదలకపోవడంతో ప్రభుత్వం కేటాయింపును రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

# మహిళలు పిల్లల భద్రత కై శక్తి బృందాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 10 : మహిళల స్వావలంబనే దిశగా చంద్రన్న అడుగులు వేస్తున్నారని "బా వుడా" చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు అన్నారు. సోమవారం "బా వుడా" చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు నివాసం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల స్వావలంబనే దిశగా చంద్రన్న అడుగులు వేస్తూ మహిళలు ఆర్థికంగా వృద్ధుచెంది వారి కాళ్లపై వారు నిలబడేలా డ్వాక్రా సంఘాలను చంద్రబాబు ఏర్పాటు చేసి మానసిక ధైర్యాన్ని పెంపొందించారు. మహిళలకు అత్యధిక గౌరవం ఇచ్చే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తొలి తెలుగు మహిళా స్పీకర్ అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేసిన ఘనత టిడిపికే దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల కోసం అనేక పథకాలను రూపొందించింది. మహిళా సంక్షేమం సాధికారత భద్రత కోసం వివిధ సంస్థలతో అవగాహన కుదుర్చుకొని అనేక పథకాలు కార్యక్రమాలను ప్రారంభించిందన్నారు. లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా సె ర్ఫ్ మెప్మా ఎంఎస్ ఎం ఈ రంగాలలో మహిళల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టి పెట్టింద, ఇందుకు సంబంధించి ప్రకటన సీఎం చంద్రబాబు విడుదల చేశారు, మెప్మాలో 30 వేల మంది రాపిడ్ లో 10 వేల మహిళలు స్వయం ఉపాధి పథకంలో4 వేలు, టూరిజం సంబంధిత రంగాల్లో4 వేలు, తృప్తి హెూటల్లో 4 వేలు, స్మార్ట్ స్టేట్స్ వెండింగ్ జోన్లలో 2 వేలమంది, టిట్ కో లైవ్లీహు డ్ సెంటర్లలో మరో రెండు వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. వ్యవసాయ అధికారిక తయారీ యూనిట్లు, సేవారంగం వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసింది. 2025-26 సంవత్సరానికి ఎం ఎస్ ఎం ఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు కార్యచరణను ప్రభుత్వం విడుదల చేసింది. మహిళలు పిల్లల భద్రత కోసం సీఎం చంద్రబాబు శక్తి బృందాలను ప్రారంభించారు. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, చిన్నారులపై వేధింపులను నిరోధించడమే ప్రధాన లక్ష్యంగా శక్తి బృందాలు పనిచేస్తున్నాయన్నారు. అలాగే నేరాలను అరికట్టడం తక్షణ సహాయం అందించడంతో పాటు వారికి రక్షణ కవచన్ల శక్తి బృందాలు ఉంటాయి అన్నారు. చేనేతరంగాన్ని పరుగులు పెట్టించేందుకు ముఖ్యమంత్రి చేనేత రథాలను ప్రారంభించారు. వీటి ద్వారా చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించాలని నిర్ణయించారు. ప్రతి జిల్లాకు రూ.60 లక్షలు కేటాయించారు. దీని ద్వారా చేనేత ఉత్పత్తులు విక్రయం మరింత సులభ తరం కానుంది, ప్రతి చేనేత మహిళకు 36 చీరలు నేసే నూలును ఉచితంగా పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇప్పించడంతోపాటు వారికి ఉచితంగా మిషన్లు పంపిణీ చేస్తామన్నారు. కుట్టులో ఆధునిక శిక్షణ తరగతులు నిర్వహించిన మహిళల స్వయం ఉపాధికి ప్రభుత్వం పరంగా తోడ్పాటును ప్రభుత్వం అందించనుంది, ఉమెన్ ఫర్ ఉమెన్ బై ఉమెన్ కార్యక్రమంలో భాగంగా లక్షకు పైగా డ్వాక్రాఉత్పత్తులను రికార్డు స్థాయిలో విక్రయించారు. ఎన్ డి సి ప్లాట్ఫారం వావ్ జెనీ యాప్ లను ఉపయోగించి 5.13 కోట్లు ఆర్జించింది. ఇందుకోసం సాధించిన గిన్నిస్ రికార్డును ముఖ్యమంత్రికి అందించారు.7,471 పట్టణ పేద మహిళలకు 645.52 కోట్లు బ్యాంకు రుణాలు పంపిణీ చేశారు. ఒక్కో మహిళకు సుమారు,రూ. 50 వేల నుంచి రూ.2 లక్షలు అందజేశారు. లబ్ధిదారులకు రూ. లక్ష మంజూరు కోసం చెక్కులు అందజేశారు. ఉత్పాదిక రుణ పథకం కింద 1,826.43 కోట్లు,43 వేలమంది గ్రామీణ మహిళలకు బ్యాంకుల లింకేజీ ద్వారా స్త్రీ నిధి కింద 1,000 కోట్లు అందించారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి సంబంధించి ఫ్లిప్ కార్ట్ సంస్థలతో ఒప్పందం కుదిరింది. వ్యవసాయేతర ఉత్పత్తులపై మహిళలకు వ్యాపార శిక్షను అందించేందుకు డ్వాక్రా క్యాటలిస్ట్ మేనేజ్మెంట్ సర్వీసెస్ లతో ఒప్పందం కుదుర్చుకుంది, ప్రభుత్వం ఒప్పందంపై సంతకం చేస్తుంది. ఈ ఒప్పందంతో మహిళలకు ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో చేయూత అందించనుంది. ఎంఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ తో ఒప్పందం తీర్చుకుంది, దీని ద్వారా వ్యవసాయ ఉత్పత్తులక వాల్యూ చైన్ అందించనుంది, అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు సంబంధించిన సేంద్రియ ఉత్పత్తులను కొనుగోలు చేసినందుకు కేంద్రం కలెక్టివ్ డెవలప్మెంట్తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది, చిన్న తరహా హెూటల్ వ్యాపారంలో మహిళలకు అవగాహన కల్పించేం గాటోస్ కేఫ్ తో డోక్రా ఒప్పందం కుదుర్చుకుంది, గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పనకు ఇది ఉపయోగ పడుతుంది. సర్వీస్ ప్రొవైడర్ల జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి హెూమ్ ట్రయాంగిల్ తో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది, దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా 18,515 మంది సర్వీస్ ప్రొవైడర్లకు లబ్ధి చేకూరు నుంది, వీరికి నికర ఆదాయం రూ. 15,000 నుండిరూ. నెలకు 35,000. ఎలక్ట్రీషియన్లు ప్లంబర్లు కార్పొరే టర్లు, బ్యూటీషియన్లు గృహపకరణాల మరమ్మ త్తులు మొదలైన వాటిలో సర్వీస్ ప్రొవైడర్లకు శిక్షణ ఇవ్వబడుతుంది. రేపిడితో ఒప్పందం 3 ఆన్ బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ చార్జీలను మాఫీ చేస్తుంది. దీని ద్వారా రాబిట్ పై మహిళలు రూ. 30 వేలు ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా మహిళా రైడర్లకు ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాలను అందించింది. ఇందులో760 ఇ- బైక్, 240ఇ - ఆటోలు ఉన్నాయి. ప్రకృతి అరకు కాపీ తో ఒప్పందం కుదిరింది, ప్రపంచ మార్కెట్లో అరకు కాఫీ ఉత్పత్తులను పెంచేందుకు గ్రామీణ ప్రాంతాలకు అరకు కాఫీని విస్తరింప చేసేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తామన్నారు, తొలి దశలో100 అరకు కాఫీ అవుట్ లెట్లను ఏర్పాటు చేయనున్నారు దీంతో మహిళలకు ఉపాధి లభిస్తుంది. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని 55,607 మంది అంగన్వాడీ కార్యకర్తలు,48,909 మంది హెల్పర్లకు ప్రయోజనం చేకూర్చేందుకు గ్రాడ్యుటీని అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. దీని ద్వారా ఒక్కో అంగన్వాడీ కార్యకర్తకు రూ. 1.79 లక్షల నుండిరూ. 2.32 లక్షలు ఆదాయం రానుంది. అలాగే హెల్పర్లకు రూ. 1.09 లక్షల నుండి రూ.1.41 లక్షలు రానున్నాయి, ప్రభుత్వం ఈ పథకం అమలు చేసేందుకు ఏటా17.73 కోట్లు కేటాయించనుంది. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న గ్రాడ్యుటిని సీఎం అమలు చేశారు. పదవీ విరమణ పొందిన మరణించిన ఆశ వర్కర్లకు జూన్ 2024 నుండి గ్రాడ్యుటి అమలు చేయబడుతుంది. ప్రభుత్వం గత ఏడాది జూన్ నుంచి అమలు చేయనున్న గ్రాడ్యుటీకి రూ.1.90 కోట్లు కేటాయించింది. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా మహిళలను ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సుమారు పీఎం విశ్వకర్మ పథకం ద్వారా రాష్ట్రంలో1000 మంది మహిళలు రూ. లక్ష వరకు రుణాలు మంజూరు చేయనుందని తెలిపారు.

# తాను చనిపోయినప్పటికీ ముగ్గురి ప్రాణాలు నిలబెట్టిన వరలక్ష్మి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 10: అవయవ దానం పై అవగాహనతో ముగ్గురి ప్రాణాలు నిలబెట్టిన వరలక్ష్మి మరణం లోను జీవించే ఉంటారని, అటువంటి మహిళ బాపట్ల ప్రాంత వాసి కావటం గర్వకారణం గా ఉందని శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన బాపట్ల వివేకానంద కాలనీకి చెందిన మహిళ కొపనాతి వరలక్ష్మి మృత్యువుతో పోరాడి అలసిపోయారు. బతికే అవకాశం లేని విషాదకరమైన సమయంలో వరలక్ష్మి కుటుంబం తీసుకున్న సాహసోపేతమైన అవయవదానం ముగ్గురి ప్రాణాలు నిలబెట్టడం ఎంతో సంతోషంగా ఉన్నా వరలక్ష్మి కన్నుమూయటం కలచి వేస్తుందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. అచేతనావస్థలో ఉన్నా మరొకరి ప్రాణాలు నిలబెట్ట గలిగితే అంతకంటే గొప్ప విషయం మరొకటి ఉండదన్నారు. చనిపోయినా మరొకరిలో జీవించే వరాన్ని ప్రసాదించటం కొద్ది మందికి మాత్రమే అటువంటి అవకాశం దక్కుతుందన్నారు. మరణం నుంచి జననంలోకి వచ్చి ఎందరికో పునర్జన్మనివ్వటం ఒక మహా సంకల్పంగా నిలిచిపోతుందని నరేంద్ర వర్మ అన్నారు. ఇటువంటి మహా దానమైన అవయవ దానంలో వరలక్ష్మి కుటుంబం తీసుకున్న ఈ నిర్ణయం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపాలని అన్నారు. అవయవ దానం పై అవగాహన పెరగాలన్నారు.

# రెవిన్యూ సదస్సుల్లో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వారంలోగా పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 10: జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో వచ్చిన అర్జీల పై ప్రజలు సంతృప్తి చెందే విధంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలను ప్రభుత్వం విధించిన గడువు లోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. రెవిన్యూ సదస్సుల్లో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వారం లోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయ పంటల కోతలు పూర్తయి నందున జిల్లాలో నీటి పన్ను వసూలు చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. జిల్లాలో పి4 సర్వేను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. పిఆర్ కోడ్ ప్రతి ఒక్కరు స్కాన్ చేసి సంబంధిత వివరాలను పూర్తి చేయాలని ఆయన చెప్పారు. క్యూఆర్ కోడ్ సంబంధించి జిల్లా అధికారులు గ్రామస్థాయిలో సచివాలయ సిబ్బంది అందరు కూడా కార్యాలయనికి వచ్చే ప్రజలతో క్యూఆర్ స్కాన్ చేయించి వివరాలను నమోదు చేయాలని ఆయన చెప్పారు. బాపట్ల జిల్లాలో 19వేల మంది సిబ్బంది ఉన్నారని అందరిచేత క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించా లని ఆయన చెప్పారు. జిల్లాలో 2 లక్షల మంది ప్రజలతో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయించ వలసిన లక్ష్యం ఉందని ఆయన చెప్పారు. హౌస్ హెూల్డ్ సర్వే డేటా మిస్సింగ్ ఎంప్లాయిస్ డేటా వెంటనే అప్లోడ్ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రభుత్వ సర్వేల నమోదులో వేటపాలెం మండలం వెనుకబడి ఉందని ఆయన అధికారులకు చెప్పారు. ప్రభుత్వ దాతల ప్రజల భాగస్వామ్యం పి4తో ప్రతి ఇంటికి అభివృద్ధి జీవితానికి ప్రగతి అనే వాల్ పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ స్వయం సహాయక సంఘాల ద్వారా సైనిక వెల్ఫేర్ ఫండ్ కోసం సేకరించిన 10.30 లక్షల రూపాయల చెక్కును జాయింట్ కలెక్టర్ కు అందజేశారు. సైనిక్ వెల్ఫేర్ ఫండ్ కోసం కృషి చేసిన డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ను ఏపీఎంలు ఏసీలను జాయింట్ కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, తదితరులు



పాల్గొన్నారు.

# జిల్లా లోని పొగాకు రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 10 : జిల్లాలోని అద్దంకి, పర్చురు నియోజకవర్గం లోని రైతుల పండించిన నల్లబర్లి పొగాకు కొనుగోలు చేయుటకు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సిపిఎం పార్టీ బృందం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందించి వెంటనే జిల్లా వ్యవసాయ శాఖ జెడి కి చెప్పి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ జిల్లాలో అద్దంకి ,పర్చురు నియోజకవర్గం లో సుమారు 30 వేల ఎకరాల్లో నల్లబర్లి పొగాకు వేయటం జరిగి0దని, ఎకరానికి రూ.1,50,000 వరకు పెట్టుబడి అవుతు0దని, ప్రవేట్ కంపెనీ వాళ్ళు మంచి ధర ఇస్తామని ప్రోత్సహించినారు, ఈరోజు ఎక్కడ కూడా పొగాకు కొనుగోలు చేయని పరిస్థితిలో రైతులు ఆందోళనలో ఉన్నారు, మధ్య దళారులు క్వింటాకు నాలుగైదు వేల రూపాయలు కన్నా ఎక్కువ కొనే పరిస్థితి లేదు, జిల్లా అధికారులు ,జిల్లాలో ఉన్న మంత్రులు ముఖ్యంగా అద్దంకి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ చొరవ చూపి కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి అద్దంకి, పర్చురు నియోజకవర్గాల్లో నల్లబర్లి పొగాకు వేసిన రైతులను ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో రైతులను కూడగట్టి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి కృష్ణమోహన్, జిల్లా కమిటీ సభ్యులు పి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే వర్ధంతికి ఘన నివాళ్ళు అర్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 10 : జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దెస ప్రజలకు చేసిన సేవలను ఎన్నటికి మరువలేనివని సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య అన్నారు. సోమవారం సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక పాత బస్ స్టాండ్ వద్దగల జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా చల్లారామయ్య విలేకరులతో మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దేశంలో ఉన్న మహిళలకు విద్యాభివృద్ధి కోసం వారు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగనన్న మహిళల సంక్షేమం కోసం చదువుకునే విద్యార్థుల కోసం అనేక పథకాలు అమ్మ ఒడి, విద్యా దీవెన,విద్యా కానుక, మహిళల కొరకు వైయస్సార్ చేయూత పథకాలను సమర్థవంతంగా అమలు చేసి సిఎం జగనన్న సుపరిపాలన అందించారని తెలిపారు. ఈ కార్యక్రమములో బాపట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కొక్కిలిగడ్డ చెంచయ్య, బాపట్ల వైసీపీ సీనియర్ నాయకులు సాయిల మురళి, జమ్ములపాలెం సర్పంచ్ కటికల యెహెూషువా లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోము: జిల్లా ఎస్పీ తుషార్ డూడి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మర్చి 10: నిర్దిష్ట గడువులోపు చట్ట పరిధిలో అర్జీలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారులు వారి వ్రాతపూర్వకమైన అర్జీలను అందజేసి స్వేచ్ఛగా తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఫిర్యాదీదారులు ఇచ్చిన అర్జీలను స్వయంగా స్వీకరించి, వారి అర్జీలను పరిశీలించి, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరిస్తామని అర్జీదారులకు జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను నిర్ణీత గడువు లోపు చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్ లకు, కార్యాలయాలకు వివిధ సమస్యలపై వచ్చే అర్జీదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారం కోసం తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పిజిఆర్ఎస్ సెల్ కు పంపాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి ఈ రోజు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 89 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాస్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# మహిళా ఆరోగ్య సంరక్షణ దేశ ప్రగతికి మూలం




రాయల్ జర్నలిజం కుప్పం మార్చి 10
చిత్తూరు జిల్లా కుప్పం మండలంలో ఎన్ కొత్తపల్లి గ్రామంలో మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్ పర్సన్ శాంతా నాగరాజు మాట్లాడుతూ మహిళల ప్రస్తుతం వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తూ పురుషులకు దీటుగా ఉండే విధంగా దేశ ప్రగతికి తోడ్పడుతున్నారని అన్నారు. కుప్పం పరిసరాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడంతోపాటు గ్రామ మహిళాభ్యుదయానికి తమ వంతు సహకారాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ హరిత మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం దేశ ప్రగతికి పునాది అని ప్రతి మహిళ తమ జీవిత కాలంలో వివిధ స్థాయిలో ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు గురించి వివరించి అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల వైస్ చైర్మన్ శేఖర్ రాజ్ మాట్లాడుతూ ప్రతి మహిళ మన దేశ ఆర్థిక వ్యవస్థ శాసించే స్థాయిలో ఉన్నారన్నారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణ కొరకు తమ వంతు సహకారం అందించిన గ్రామ సర్పంచ్ రాజశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధారాణి, మహిళా సాధికారత విభాగ కోఆర్డినేటర్ ఆశ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నారీశక్తి పర్యావరణ హిత సైకిల్ పంపిణీ కార్యక్రమం

రాయల్ జర్నలిజం, కుప్పం మార్చి 10




.చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం మండలం వెలుగు కార్యాలయం వద్ద నిర్వహించిన సైకిల్ పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ విప్ డాక్టర్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశానుసారం చిరు వ్యాపారస్తులకు పూల వ్యాపారి, పాల వ్యాపారి, కూరగాయల వ్యాపారి, ఇలాంటి వ్యాపారస్తులకు చేయూతగా సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ నాయుడు , వైస్ ఎంపీపీ ఉదయ్ కుమార్ , జనార్దన్ రెడ్డి , ఎ ఎం సి యు మార్కెట్ వైస్ ఆర్ఎస్ నాగరాజు , కుప్పం నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈడుగా రమేష్ , ఆర్ఎస్ మనీ , పుష్ప నారాయణస్వామి, సరిత,శ్యామలమ్మ , అనసూయమ్మ , రూప , సుగుణమ్మ , కళావతి , ఏపీఎం శ్రీనివాస్ సీసీలు గోపీనాథ్, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, జ్యోతిలక్ష్మి, సంఘమిత్రలు సైకిల్ పొందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అర్జీలలో సింహభాగం సమస్యలు పరిష్కారానికి మార్గం సుగమం



అమలాపురం ( రాయల్ జర్నలిజం,)మార్చి , 10 : మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా అందిన అర్జీలలో సింహభాగం సమస్యలు పరిష్కారానికి మార్గం సుగమం అవు తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్ట రేట్లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లాస్థాయి కార్య క్రమాన్ని జిల్లాస్థాయి అధి కారులతో నిర్వహిం చారు ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా అర్జీదారుల నుండి సుమా రుగా 325 అర్జీలను జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ నిషా%శీ%తి, డిఆర్ఓ రాజకుమారి డిఆర్డిఏ, డ్వామా పిడిలు శివ శంకర్ ప్రసాద్ మధు సూదన్, ఎస్ డి సి కృష్ణమూర్తిలు స్వీక రించారు అన్ని శాఖల మం డల స్థాయి అధి కారులు మండల స్థాయి మీకోసం కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహిస్తే చాలావరకు సమస్యలు పరిష్కరించ బడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంద జేసిన అర్జీల గూర్చి సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులతో సంప్రదించి పరిష్కారానికి ఆదేశాలు జారీచేసారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా పరిష్కారం చూపాలని , గడువులోగా అర్జీలను అర్జీదారుల సంతృప్తి ధ్యేయంగా పూర్తిస్థాయి పరిష్కారాలు చూపాల న్నారు గ్రామ, మండల స్థాయిలో పరిష్కారం కావలసిన సమస్యల గూర్చి కూడా ప్రజలు జిల్లా కార్యాలయానికి వస్తున్నారని, అందు వలన ప్రజలకు డబ్బు, సమయం వృదా అవుతున్నాయన్నా రు. అం దిన అర్జీలను గడువు లోగా సంతృప్తికర స్థాయిలో పరిష్కరిస్తూ ప్రభుత్వ పనితీరు పట్ల అర్జీదారులలో విశ్వసనీ యతను పెంపొం దించాలన్నారు ప్రతి సోమ వారం జిల్లా కేంద్రం తో పాటు మండల కేంద్రా లలో గల తహశీల్దార్ లేదా ఎమ్.పి.డి.ఓ కార్యాల యాలవద్ద ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార కార్య క్రమం నిర్వహించ బడుతున్న దనే విషయాన్ని క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలియజేయాలని, గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. మండల కార్యా లయం లో అందజేసిన ప్రతి ధరఖాస్తుపై చర్యలు తీసుకోవడం జరుగు తుందని, తీసుకున్న చర్యలను జిల్లాస్థాయిలో సమీక్షించడం జరుగు తుందని జిల్లా కలెక్టరు తెలిపారు. కావున అచ్చట కూడా ప్రజలు సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసు కొనవచ్చునన్నారు. మండల, మున్సిపాలిటీ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా స్థాయి పిజిఆర్ఎస్ లో సమర్పిం చాలని ఆయన స్పష్టం చేశారు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చి న అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అం దుకుగాను వచ్చిన ప్రతీ ఆర్జీని అవగాహన చేసు కోవడం, అర్జీదారుని వద్దకు వెళ్లి సమస్య గూర్చి మాట్లాడడం, సమస్య సంబంధిత శాఖ పరిధిలోనిది అయితే విచారించి పరిష్కార మార్గాలు చూపాలని శాఖ పరిధిలోనిది కాకపోతే తెలియజే యడం, అందుకు గల కారణాలను వివరించ డం, తదుపరి కార్యాచ రణ పై అర్జీదారునికి అవగాహన కల్పించడం వంటి సూత్రా లను పాటించాలని అధి కారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం దుర్గారావు దొర, డి సి హెచ్ ఎస్ కార్తీక్, డిపిఓ శాంత లక్ష్మి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సిహె చ్ ఎన్వి కృష్ణారెడ్డి, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్రీయ విద్యాలయం ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

కాకినాడ (నేటి సత్తా విలేకరి)మార్చి , 10 : 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఒకటవ తరగతి ఆన్లైన్ అడ్మిషన్ ప్రక్రియ మొదలైంది, 21వ తేది వరకు అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాల్సిందిగా విద్యాలయ ప్రిన్సిపాల్ బి. శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఒప్పంద ప్రాతిపదికన ఉపాధ్యాయ నియామకానికి,ప్యానెల్ సిద్ధ పరచచడానికి కేంద్రీయ విద్యాలయం కాకినాడలో 14 వ తేదీ ( శుక్రవారం ) ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టుగా విద్యాలయ ప్రిన్సిపాల్ బి.శేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో వాక్ ఇన్ ఇంటర్వ్యూ కి హాజరు కాగలరని ప్రిన్సిపాల్ తెలిపారు.

# యువత పోరు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్యప్రకాష్

రావులపాలెం( రాయల్ జర్నలిజం,)మార్చి , 10 : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో రామచంద్రపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ , డా బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పిల్లి సూర్య ప్రకాష్ గారు కొత్తపేట నియోజకవర్గం ముఖ్య నాయకులు మరియు యువతతో కలిసి యువత పోరు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు మార్చి 12వ తేదీన యువత పోరు అనే కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది ఆ కార్యక్రమానికి అందరూ వచ్చి జయప్రదం చేయాలని కోరారు .రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు అరికట్టేందుకు మేధావులు మౌనం విడాలని ఆయన అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయల నిధులతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు నిర్మిస్తే వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు వారి అనుచరులకు తక్కువ రేటుకు కట్టబెట్టేందుకు చూస్తున్నారని తీవ్రంగా ధ్వజమెత్తారు... రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, విద్యా దీవెన, వసత దీవెన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు...కూటమి ప్రభుత్వ విధానాల వల్ల పేద విద్యార్థులు చదువును కొనసాగించలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు...ఈ పరిస్థితులను ప్రశ్నించేందుకు రాష్ట్రంలో మేధావులు మౌనం వీడాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు, యువజన విభాగం అధ్యక్షులు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# రిజర్వేషన్ జాబితాలో ఓబీసీగా గుర్తించాలి



రాయల్ జర్నలిజం, కుప్పం మార్చి 10 : కుప్పం నియోజకవర్గ కోఆర్డినేటర్ చెక్కు నత్తం మణి, సాధికార సమితి అధ్యక్షులు మునిరత్నంలు శాసనమండలి సభ్యులు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను సోమవారం కలిశారు. ప్రభుత్వ రిజర్వేషన్ జాబితాలో ఓబీసీగా గుర్తించాలని వారు కంచర్ల శ్రీకాంత్ ను కోరారు. అనంతరం ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సూర్యప్రకాష్, నియోజకవర్గ కోఆర్డినేటర్ చెక్కునత్తం మణి, నియోజకవర్గ యువత అధ్యక్షులు బాలాజీ, ప్రభు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలను అదుపు చేసేందుకు మూడో కన్ను గాలిలోకి ఎగురవేసిన, ఎస్పీ, కలెక్టర్.

కాకినాడమార్చి , 10 :వేగంగా మారుతున్న కాలంతోపాటు కాకినాడ జిల్లా పోలీస్ సూపరిడెంట్ జి బిందు మాధవ్, జిల్లా మెజిస్ట్రేట్ షణ్మోహన్ తో కలిసి కాకినాడ జిల్లాకు 13 డ్రోన్లు కొనుగోలు చేసి సోమవారం తర్ఫీదు పొందిన పోలీసులతో ప్రయోగించారు , ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ , కలెక్టర్, మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు నేరాలను అదుపు చేసేందుకు సాంకేతికతను ఉపయోగించుకుని నేరస్తుల గుండెల్లో రైలు పరిగెత్తిచ్చే విధంగా ఈ డ్రోన్లు ఉపయోగపడతాయని మొదటి విడతలో భాగంగా 13 డ్రోన్లను అన్ని స్టేషన్లకు ఇచ్చామని రానున్న కాలంలో మరిన్ని డ్రోన్లు కొనుగోలు చేసి నేరాలను అదుపు చేసేందుకు ఉపయోగించి నేరం చేయాలన్న ఆలోచన కూడా లేకుండా చేస్తామని అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన కాలేజీలు వద్ద రేష్ డ్రైవింగ్ చేసిన ఈ డ్రోన్లతో కనిపెట్టి వారిపై కేసులు పెడతామని అన్నారు అనంతరం ప్రతి సర్కిల్ ఇన్స్పెక్టర్కు ఒక డ్రోన్ చొప్పున వారికి అప్పగించారు.

# ఎన్టీఆర్ టిడ్కోలో మిగిలి ఉన్న గృహాల పనులు పూర్తిచేసి,జూన్ నాటికి నూటికినూరుశాతం ఇండ్లను లబ్ధిదారులకు అందజేయాలి



పాలకొల్లు: ( రాయల్ జర్నలిజం,)మార్చి , 10 :టిడ్కోలో మిగిలి ఉన్న పనులు వేగవంతం చేసి జూన్ నాటికి ఆఖరి ఇంటి వరకు లబ్ధిదారులకు అందజేయాలని మంత్రి రామానాయుడు ఆదేశించారు.సోమవారం స్థానిక పురపాలక సంఘం కార్యాలయ కమీషనరు ఛాంబరులో పట్టణంలో అభివృద్ధి పనులు,టిడ్కో గృహాలలో మిగిలి ఉన్న పనులు పూర్తిపై పురపాలక సంఘం,సంబంధిత అధికారులతో పనులు వారీగా సుధీర్ఘంగా మంత్రి సమీక్షించారు.అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదని, పనులు పూర్తిచేసి ప్రజలకు వాడుకలోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలతో పాటు పురపాలక సంఘాలను నిర్వీర్యం చేసారని,అరబస్తా సిమెంటు,రూపాయి పని నోచుకోలేదన్నారు.టిడిపి ప్రభుత్వం హయాంలో 90 శాతం పూర్తి చేసిన టిడ్కో గృహాలను,ఐదేళ్లలో 10 శాతం పూర్తి చేయలేక పోయారన్నారు.టిడ్కోలో మిగిలి ఉన్న పనులు పూర్తి చేసి జూన్ నాటికి లబ్ధిదారులకు అందించాలని ఆదేశించారు.పట్టణంలో డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ భవనం, బొండాడ వెంకటరాజు గుప్తా (ఎన్టీఆర్ కళాక్షేత్రం), రామగుండం ఉద్యానవనం, అబ్దుల్ కలాం ఉద్యానవనం, హిందూ స్మశాన వాటిక, తదితర అభివృద్ధి పనులను పూర్తి చేసేలా దృష్టి సారించాలని తెలిపారు. పట్టణ శివారు ప్రాంతాలకు ఇంకా ఎక్కువగా మంచినీటిని అందించుటకు మరో 11 యంయల్డి రూ 13 కోట్లతో అంచనాలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించా మని తెలిపారు.పనులు వేగవంతంగా చేసి ప్రజలకు వాడుకలోకి తీసుకొచ్చేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు.ఇంటి నిర్మాణాలకు 2.50 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని, యస్సి లకు మరో రూ 50 వేలు,యస్టి అయితే రూ 75 వేలు అదనగా ఇస్తామన్నారు.క్యాబినెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు బిసిలకు కూడా మరో 50 వేలు చొప్పన ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారని మంచి శుభ పరిణామం అన్నారు.ఇండ్ల నిర్మాణం కొరకు అర్హులు ధరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో కమీషనరు బి.విజయసారథి, గృహనిర్మాణ శాఖ ఈఈ యం.శ్రీనివాసు,టిడ్కో ఇంజనీరు ఆర్,రేవంత్, టిడ్కో ఇంజనీరు టి.మణికంఠ, సంబంధిత శాఖల అధికారులు, నాయకులు గండేటి వెంకటేశ్వర రావు, పెచ్చేట్టి బాబు,ఉన్నమట్ల కబర్ధి,బోణం చినబాబు,కర్నేని గౌరునాయుడు,ధనాని సూర్య ప్రకాష్,బిరుదుకోట సోమశేఖర్, పోట్నూరి శ్రీనివాసు,జగ్గురోతు రాంబాబు,మల్లంపల్లి ఫకీరు బాబు,వల్లభు శ్రీనివాసు, మీసాల రామచంద్ర రావు, వార్డు సచివాలయం, మున్సిపల్ సిబ్బంది,టిడిపి, జనసేన,బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోము వీర్రాజు.. మరో సీనియర్ నేత పేరు తెరపైకి వచ్చినా సరే!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా సోమువీర్రాజు పేరు ఖరారైంది. ఒకటి రెండు పేర్లు తెరపైకి వచ్చినా సరే సోము వీర్రాజు వైపు అధిష్టానం మొగ్గు చూపింది. సోము వీర్రాజు ఇవాళ నామినేషన్ దాఖలు చేస్తారు. ఆయన గతంలో కూడా ఎమ్మెల్సీగా పనిచేసిన సంగతి తెలిసిందే. అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో టీడీపీకి మూడు.. జనసేన పార్టీ, బీజేపీలకు చెరో స్థానం కేటాయించారు.ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి ఎవరో తేలిపోయింది. ఆ పార్టీ తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీనియర్ నేత సోము వీర్రాజు పేరును అధిష్టానం ఖరారు చేసింది. ఇవాళ వీర్రాజు నామినేషన్ దాఖలు చేస్తారు. బీజేపీ ఎమ్మెల్యేలు, టీడీపీ ఎమ్మెల్యేలు సోము వీర్రాజు అభ్యర్థిత్వానికి మద్దతుగా సంతకాలు చేయనున్నారు. ఇవాళ నామినేషన్లకు చివరి రోజు కావడంతో.. సోమువీర్రాజు పేరును ఖరారు చేసినట్లు బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్ రాజుకు ఢిల్లీ నుంచి సమాచారం అందించారు.సోమువీర్రాజు గతంలో 2014 నుంచి 2019 మధ్య కాలంలో కూడా ఎమ్మెల్సీగా పనిచేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు. ఆ తర్వాత దగ్గుబాటి పురందేశ్వరిని అధిష్టానం రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా నియమించింది. ఏపీలో ఖాళీగా ఉన్న ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమిలో టీడీపీకి 3.. జనసేన పార్టీకి, బీజేపీలోకు ఒక్కొక్కటి చొప్పున కేటాయించారు. అయితే బీజేపీ నుంచి ఎమ్మెల్సీగా ఎవరికి అవకాశం దక్కుతుందనే చర్చ జరిగింది. చివరి నిమిషంలో సోమువీర్రాజుకు ఛాన్స్ ఇచ్చారు. పాకాల సత్యనారాయణ పేరు కూడా తెరపైకి వచ్చిన వీర్రాజు వైపు అధిష్టానం మొగ్గు చూపింది.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఐదు స్థానాల్లో టీడీపీ అభ్యర్థులుగా బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మలను ప్రకటించగా.. వారు ఇవాళ నామినేషనల్లు దాఖలు చేశారు. బీసీలు ఇద్దరు, ఎస్సీలు ఒకరికి అవకాశం కల్పించింది టీడీపీ. మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలకు చెరో స్థానాన్ని కేటాయించగా.. జనసేన పార్టీ అభ్యర్థిగా నాగబాబు ఇప్పటికే నామినేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. బీజేపీ అభ్యర్థిగా సోము వీర్రాజుకు అవకాశం దక్కింది. అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీయే కూటమి అన్ని స్థానాలూ గెలచుకుంటుందని చెబుతున్నారు.అయితే టీడీపీ నుంచి పలువురు ఆశావహులు ఎమ్మెల్సీ టికెట్ల ఆశించారు.. కానీ వారికి ఛాన్స్ దక్కలేదు.. 2027లో మరికొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతాయని.. అప్పుడు వారికి అవకాశం కల్పిస్తారని చెబుతున్నారు. ఎమ్మెల్సీ పదవి ఆశించి రానివారిని అధిష్టానం బుజ్జగిస్తోంది.

## టీడీపీని వీడి వైసీపీలో చేరిన ముగ్గురు నేతలు..



ప్రొద్దుటూరు : కడప జిల్లా ప్రొద్దుటూరు మున్సిపాల్టీలో టీడీపీకి గట్టి షాక్. కూటమి అధికారంలోకి రావడంతో వైసీపీకి చెందిన కొందరు కౌన్సిలర్లు ఎమ్మెల్యే ఎన్.వరదరాజులరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. అలా చేరిన ముగ్గురు కౌన్సిలర్లు తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి సమక్షంలో 8, 39, 40వ వార్డుల కౌన్సిలర్లు రాగుల శాంతి, రావులకొల్లు అరుణ, చింపిరి అనిల్‌కుమార్ చేరడం విశేషం.కడప జిల్లా రాజకీయాల్లో ఆసక్తిక పరిణామం కనిపించింది. ప్రొద్దుటూరులో టీడీపీలో చేరిన ముగ్గురు కౌన్సిలర్లు తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఇటీవల ప్రొద్దుటూరు మున్సిపాలిటీలోని కౌన్సిలర్లు వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీలో చేరారు.. వీరిలో ముగ్గురు కౌన్సిలర్లు తిరిగి సొంతపార్టీ వైఎస్సార్సీపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి సమక్షంలో రాగల శాంతి (8వార్డు) ,రావులకొల్లు అరుణ (40వ వార్డు), చింపిరి అనిల్ కుమార్ (39 వార్డు)లు వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ నుంచి టీడీపీలోకి వెళ్లిన వారు.. అక్కడ గౌరవం ఉండదని తెలుసుకున్నారన్నారు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి. ఈ ముగ్గురు కౌన్సిలర్లు టీడీపీలో చేరిన సమయంలో.. వారి అభిప్రాయాన్ని గౌరవించానన్నారు రాచమల్లు. వైఎస్సార్‌సీపీ నుంచి వెళ్లిపోయిన వాళ్లు తిరిగి మళ్లీ ఎప్పుడు పార్టీలోకి వచ్చినా సంతోషంగా ఆహ్వానిస్తానన్నారు.ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో మొత్తం 41 వార్డులు ఉన్నాయి. వీటిలో 40 స్థానాలను వైఎస్సార్‌సీపీ గెలచుకుంది.. ఒక్కస్థానంలో టీడీపీ విజయం సాధించింది. అయితే టీడీపీ నుంచి గెలిచిన ఒక్కరు కూడా వైఎస్సార్‌సీపీలో చేరడంతో అక్కడ టీడీపీకి బలం లేకుండాపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి వైఎస్సార్‌సీపీ నుంచి 18మంది కౌన్సిలర్లను టీడీపీలో చేర్చుకున్నారు. మరో ముగ్గురు కౌన్సిలర్లు టీడీపీలో చేరితే ఛైర్మన్ పదవి దక్కించుకోవచ్చని భావించారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠం పోకుండా జాగ్రత్తగా పడ్డారు.వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీలో చేరిన కౌన్సిలర్లను మళ్లీ పార్టీలోకి తీసుకొచ్చే ప్రయత్నలు చేశారు రాచమల్లు. టీడీపీలో చేరిన కౌన్సిలర్లతో మాట్లాడి మళ్లీ పార్టీలోకి వచ్చేలా చేశారు. 8, 39,40 వార్డుల కౌన్సిలర్లు శాంతి, అనిల్, అరుణలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. దీంతో ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో 18కి చేరిన టీడీపీ బలం 15కు పడిపోయింది. వైఎస్సార్‌సీపీ బలం 23 నుంచి 25కు చేరింది. ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్మన్ పదవి వైఎస్సార్‌సీపీ ఖాతాలోనే ఉంది. అయితే అధికార పార్టీ టీడీపీలో చేరిన ముగ్గురు కౌన్సిలర్లు మళ్లీ వైఎస్సార్‌సీపీలో చేరడం ఆసక్తికరంగా మారింది.

## తిరుమల శ్రీవారికి టీటీడీ చల్లని కబురు.. హమ్మయ్యా, ఎండాకాలంలో ఆ సమస్య లేకుండా చేశారు



అమరావతి : తిరుమలకు నిత్యం వేలాదిమంది భక్తులు వస్తుంటారు.. వీరిలో ఎక్కువమంది నడక మార్గంలో శ్రీవారి దర్శనానికి వస్తారు.. అయితే ఎండాకాలం రావడంతో నడకమార్గంలో వెళ్లే భక్తులు ఇబ్బందిపడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన టీటీడీ కీలక ఏర్పాట్లు చేసింది.. భక్తులకు ఉపశమనం కల్పించేలా జర్మన్ షీట్లతో తాత్కాలిక పైకప్పు ఏర్పాటు చేశారు.. వేసవి నుంచి ఉపశమనం దక్కింది అంటున్నారు భక్తులు.తిరుమల వెళ్లే భక్తులకు టీటీడీ చల్లటి కబురు చెప్పింది.. అలిపిరి మార్గంలో నడక భక్తులకు వేసవి నుంచి ఉపశమనం కలిగింది. ఎండల నుంచి రిలీఫ్ కోసం టీటీడీ తాత్కాలిక పై కప్పును ఏర్పాటు చేసింది. తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తుల్లో 30 నుంచి 40 శాతం మంది అలిపిరి నడకమార్గంలో వస్తారు. ఈ అలిపిరి మార్గంలో.. లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి మోకాళ్ల పర్వతం వరకు.. దాదాపు 1.6 కిలోమీటర్ల మేర మొదటిఘాట్ రోడ్డు వెంట భక్తులు నడవాల్సి ఉంటుంది.భక్తులు తిరుమలకు కాలినడక వెళ్లాలనే మొక్కుకావడంతో చెప్పులు లేకుండానే నడుస్తారు. ఈ మార్గంలో దాదాపు కిలోమీటరు వరకు శాశ్వత షెడ్డు ఉన్నా.. మరో 600 మీటర్ల మేర ఎండకు కాలుతున్న రోడ్డుపైనే నడవాల్సిన పరిస్థితి ఉంటుంది. అందుకే వీరికి ఎండ నుంచి ఉపశమనం పొందేలా టీటీడీ ఏర్పాట్లు చేసింది. అందుకే టీటీడీ ఇంజినీరింగ్ విభాగం జర్మన్ షీట్లతో తాత్కాలిక పైకప్పును ఏర్పాటు చేసింది. దీంతో భక్తులకు వేసవి నుంచి కాస్త ఊరట దక్కిందని చెప్పాలి. టీటీడీ ఏర్పాట్లపై భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఒంటిమిట్టలో భారీ ఏర్పాట్లు

ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న జరిగే శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. ఒంటిమిట్టలోని పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, జిల్లా అధికారులతో ఆదివారం ఆయన సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఒంటిమిట్టలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు టీటీడీ ఛైర్మన్ సూచించారు. టీటీడీ అధికారులు, కడప జిల్లా అధికారులు సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా, నిర్మాణాత్మకంగా ఏర్పాట్లు చేయాలని కోరారు. భక్తులకు అందరికీ ముత్యాల తలంబ్రాలు, ప్రసాదాలు అందేంచేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఏడాది సీతారాముల కళ్యాణానికి భక్తుల సంఖ్య పెరుగుతోందని, భక్తుల తాకిడికి తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించాలన్నారు. టీటీడీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ మరియు పోలీసులు సమన్వయంతో పనిచేయాలన్నారు.శ్రీ సీతారాముల కళ్యాణం రోజున ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగ రాదని, అవసరమైన జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు, వేసవి నేపథ్యంలో అగ్ని మాపక శాఖ మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆహ్వానం పత్రికలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు సేవలు అందించేందుకు అవసరమైన శ్రీవారి సేవకులను ఏర్పాటు చేయాలని, భక్తులను ఆకట్టుకునేలా పుష్పాలంకరణ, విద్యుత్ అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు విరివిగా పంపిణీ చేయాలని కోరారు. అత్యవసర వైద్య సేవలు, అవసరమైన మందులు నిల్వ ఉంచాలన్నారు. శాఖలవారీగా అధికారులు చేయనున్న పనులను ఛైర్మన్ కు నివేదించారు.అంతకు ముందు కల్యాణ వేదిక ప్రాంగణాన్ని టీటీడీ ఛైర్మన్ అధికారులతో కలిసి పరిశీలించారు. కల్యాణ వేదిక ప్రాంగణాన్ని చక్కని పుష్ప, విద్యుత్ అలంకరణలతో అలంకరించాలని సూచించారు. భక్తుల ప్రవేశం, నిష్క్రమణ మార్గాల్లో పటిష్టంగా భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వేసవి నేపథ్యం, అనుకోకుండా వర్షం వచ్చినా ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద చేపడుతున్న ఏర్పాట్లపై ఛైర్మన్ కు జేఈవో నివేదించారు.అమరావతి లోని వేంకట పాలెంలో మార్చి 15వ తేదీన జరుగనున్న శ్రీ శ్రీనివాస కళ్యాణోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని, స్వామి వారి కళ్యాణాన్ని అందరూ చూసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అమరావతిలోని టీటీడీ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో తొలిసారి శ్రీనివాస కళ్యాణోత్సవం జరుగుతోందని, భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించామని తెలిపారు

## తెలంగాణలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు.. మరో వారం రోజుల్లో మాడు పగిలే ఎండలు



హైదరాబాద్: తెలంగాణలో ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వచ్చే వారం రోజుల్లో టెంపరేచర్లు 40 డిగ్రీలు దాటుతాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండే సమయంలో బయటకు వెళ్లొద్దని అంటున్నారు.తెలంగాణలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఏడాది జనవరి చివరి వారం నుంచే ఎండలు ప్రారంభం కాగా.. మార్చి మొదటి వారం నుంచి రోజు రోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతూనే ఉన్నాయి. భానుడి ప్రతాపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు. భయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. ఉదయం 9 గంటలకే భానుడి భగభగలు మొదలవుతున్నాయి. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో ఉదయం 10 తర్వారా రోడ్లపై జన సంచారం తగ్గుతోంది. తీవ్రమైన ఎండ, వేడి గాలులు, ఉక్కపోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మరో వారం రోజుల్లో రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.రానున్న 5 రోజుల్లో సగటు ఉష్ణోగ్రతలు 36 నుంచి 40 డిగ్రీల మధ్య నమోదయ్యే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. ఆదివారం అత్యధికంగా నల్గొండ జిల్లా చిట్యాలలో 39.8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైందని అధికారులు వెల్లడించారు. కరీంనగర్, హనుమకొండ, భూపాలపల్లి, కరీంనగర్, అసిఫాబాద్, నిజామాబాద్, మేడ్చల్, నారాయణ్ పేట్, నిర్మల్, పెద్దపల్లి, సూర్యాపేట, వనపర్తి, మహబూబాబాద్ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రత 39.7డిగ్రీలుగా రికార్డ్ అయినట్లు చెప్పారు. హైదరాబాద్ నగరంలోనూ 37 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైనట్లు చెప్పారు. ఎండల తీవ్రత పెరుగుతుండటంతో జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు.ఈ జాగ్రత్తలు తీసుకోండిఎండా కాలంలో తగినన్ని జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బ తగిలే ఛాన్స్ ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల మధ్య బయటకు వెళ్లకపోవటమే మంచిదని చెబుతున్నారు. ఇంటి వాతావరణం చల్లగా ఉండేటట్లు చూసుకోవాలని.. రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీళ్లను తాగాలని చెబుతున్నారు. ఆహారంలో పోషక విలువలు ఉండేలా చూసుకోవాలంటున్నారు. వదులుగా ఉండే కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని.. డీహైడ్రేషన్‌కు గురి కాకుండా నీటితో పాటుగా మజ్జిగ, కొబ్బరినీళ్లు, జ్యూస్ తాగాలని చెబుతున్నారు. ఆల్కహాల్, సిగరెట్, కెఫీన్ వంటి వాటికి దూరంగా ఉండాలని.. మసాలా ఫుడ్స్, వేపుళ్లకు కూడా దూరంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

## చిన్నారి ప్రాణం తీసిన వేరుశనగ గింజ.. అయ్యో దేవుడా..! కన్నవారికి కడుపుకోత



హైదరాబాద్: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం నాయక్‌పల్లిలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. వేరుశనగ గింజ ఏడాదిన్నర వయస్సు ఉన్న చిన్నారి ప్రాణం తీసికింది. వేరుశనగ గింజ గొంతులో అడ్డంగా ఇరుక్కొని చిన్నారి మృతి చెందాడు. దీంతో బాలుడి కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది.మృత్యువు ఎప్పుడు ఏ రూపంలో వస్తుందో ఎవరూ ఊహించలేరు. మనిషి జీవితం నీటి బుడగ లాంటిదని అంటుంటారు. అప్పటి వరకు సరదాగా గడిపినవారు కూడా ఉన్నట్లుండి మృత్యువు ఒడిలోకి చేరుకుంటారు. నా అనుకున్న వారికి తీవ్ర శోకాన్ని మిగిల్చి లోకాన్ని విడిచి వెళ్తుంటారు. అనుకోని ప్రమాదాలు కారణంగా అర్థాంతరంగా తనువు చాలిస్తుంటారు. తాజాగా.. మహబూబాబాద్ జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గొంతులో వేరుశనగ గింజ ఇరుక్కొని 18 నెలల చిన్నారి ప్రాణాలు కోల్పోయాడు. ఆడుకుంటూ వేరుశనగ గింజ నోట్లో పెట్టుకున్న చిన్నారి అది గొంతులో ఇరుక్కుపోవటంతో ఊపిరాడక చనిపోయాడు. ఈ ఘటన ఈనెల 8న జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం నాయక్‌పల్లి గ్రామానికి చెందిన వీరన్న కల్పన దంపతులు. వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. వీరన్న వ్యవసయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఏడాదిన్నర వయస్సు ఉన్న కుమారుడు అక్షయ్ ఇంట్లో ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో ఇంటి ఆవరణలో ఎండబెట్టిన వేరుశనగ గింజలు తినేందుకు ప్రయత్నించాడు. వేరుశనగ గింజ తీసుకొని నోట్లో పెట్టుకున్నాడు. అయితే అది గొంతుకు అడ్డంగా ఇరుక్కుపోయింది. శ్వాస తీసుకోవటం ఇబ్బందిగా మారటంతో అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన తల్లిదండ్రులు వెంటనే బాలుడిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.పరీక్షించిన డాక్టర్లు.. పరిస్థితి విషమించిందని వెంటనే వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లాలని సూచించారు. 108 అంబులెన్స్‌లో హుటాహుటిన ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. అప్పటికే చిన్నారి ప్రాణాలు కోల్పోయినట్లు డాక్టర్లు వెల్లడించారు. దీంతో చిన్నారి కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. 'అయ్యో దేవుడా.. ఒక్కగానొక్క కూమారుడిని దూరం చేశావా..?' అంటూ కన్నవారు గుండెలవిసేలా విలపించటం అక్కడున్న వారిచే కంటతడి పెట్టించింది. చిన్నారి మృతితో గ్రామంలోనూ విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.అయితే చిన్న పిల్లలు ఉన్న తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. వారు తెలిసీ తెలియక ఏది పడితే అది నోట్లో పెట్టుకునే ప్రమాదం ఉంది. చాలా సందర్భాల్లో ప్రమాదకర వస్తువులు నోట్లో పెట్టుకొని పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. కాబట్టి చిన్నారులపై తల్లిదండ్రులు ఎప్పుడూ ఓ కన్నేసి ఉంచటం మంచిది.

## ఆకట్టుకుంటున్న రోకో శాండ్ ఆర్ట్.. కుప్పం కళాకారుడి అద్భుత సృష్టి



రాయల్ జర్నలిజం, కుప్పం మార్చి 10 : ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకొని సంబరాల్లో మునిగిపోయింది యావత్ భారతదేశం. దుబాయ్‌లో న్యూజిల్యాండ్‌తో తలపడ్డ భారత జట్టు అద్భుత ఆటతీరుతో ట్రోఫీ గెలుచుకున్నారు. కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన రోహిత్ శర్మ విజయానికి బాటలు వేశాడు. ఒకానొక సమయంలో భారత జట్టు వరుసగా మూడు వికెట్లు కోల్పోయి తడబడింది. కానీ, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్ వికెట్‌ను కాపాడి సూపర్ భాగస్వామ్యం నెలకొల్పారు. అయ్యర్ 48 పరుగులు చేయగా, అక్షర్ కూడా 29 పరుగులు చేశాడు. చివర్లో రాహుల్ 33 బంతుల్లో 34 పరుగులు చేసి మ్యాచ్‌ను ముగించి భారత్‌ను గెలిపించి కప్పును అందించాడు.ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ పోరులో రోహిత్ సేన భారత్ కు అందించిన విజయం దేశం నలుమూలల తాకింది. క్రీడాభిమానులు ఆనందానికి హద్దులు లేకుండా చేసింది. ప్రధాని నరేంద్ర మోడీ నుంచి సామాన్యుడి దాకా భారత జట్టు సాధించిన అద్భుత విజయాన్ని ఆస్వాదించింది. అసాధారణ మ్యాచ్ లో ఛాంపియన్ గా నిలిచిన టీమిండియాకు మరో కప్పు సొంతమైన వేళ చిత్తూరు జిల్లాలో ఒక కళాకారుడు అద్భుత చిత్రాన్ని ఆవిష్కరించాడు. కుప్పంకు చెందిన పురుషోత్తం టీం ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ, కింగ్ కోహ్లీల స్నేహ బంధాన్ని సాండ్ ఆర్ట్ రూపంలో ఆవిష్కరించాడు.ఫైనల్లో న్యూజిలాండ్ పై ఆల్ రౌండ్ షో చేసిన టీమిండియా ఆటగాళ్లు మైదానంలో భలేగా సంబరాలు జరుపుకోగా అదే జోష్ అంతటా కనిపించింది. టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్, స్టార్ బ్యాటర్ కోహ్లీలు రోకోగా అదిరిపోయే ఆట తీరును ప్రదర్శించి గెలిచాక స్టంప్స్‌తో సరదాగా కోలాటం ఆడారు. ఇద్దరి స్నేహబంధంలో దాగి ఉన్న ఆనందం భారత క్రీడాభిమానుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ స్నేహం ఎంత గొప్పదో అని చాటి చెప్పే ప్రయత్నం చేసిన ఆర్టిస్ట్ పురుషోత్తం అభిమానులను ఆకట్టుకునే రోకో ఫ్రెండ్షిప్ చిత్రాన్ని చిత్రీకరించాడు. ఇద్దరు స్టార్ ఆటగాళ్ల చిత్రాలను సాండ్ ఆర్ట్ గా ఆవిష్కరించి రోహిత్, విరాట్ అభిమానులకు అంకితం చేశాడు. ఈ రోకో చిత్రం ఇప్పుడు సోషల్ మీడియాలోనూ వైరల్‌గా మారింది.

## విజయవాడ మెట్రో రైలు కల సాకారానికి తొలి అడుగు..



అమరావతి : ఏపీ వాసుల మెట్రో కల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలోని కేసరపల్లి దగ్గర మెట్రో కోచ్ డిపోను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అక్కడి నుంచి స్టార్ట్ అయి విజయవాడలోని పీఎన్బీఎస్ వరకూ ఒక కారిడార్ వస్తుంది. ఈ 26 కిలోమీటర్ల మార్గం విజయవాడ మెట్రో మొదటి దశలో ఎంతో కీలకమైనది. గన్నవరం నుంచి గూడవల్లి, నిడమానూరు, ప్రసాదంపాడు, రామవరప్పాడు చౌరస్తా వరకు నేషనల్ హైవే మీదుగా ఇది వస్తుంది. అక్కడ నుంచి ఏలూరు రోడ్డులోకి మలుపు తిరిగి గుణదల, మాచవరండౌన్, బీసెంట్ రోడ్డు, రైల్వేస్టేషన్ మీదుగా పీఎన్బీఎస్ వరకు మెట్రో రైలు వస్తుంది. ఇక రెండో కారిడార్ పెనమలూరు వరకు వెళ్తుంది. ఇది పీఎన్బీఎస్ నుంచి ప్రారంభమవుతుంది. 12.5 కిలో మీటర్ల ఈ రూట్ బందరు రోడ్డు మీదుగా విజయవాడలోని కీలకమైన ఆటోనగర్, బెంజ్ సర్కిల్, ఇందిరాగాంధీ స్టేడియం లాంటి రద్దీ ప్రాంతాలను కలుపుతుంది.తొలిదశలో ఏర్పాటు కానున్న 34 మెట్రో స్టేషన్లు, కోచిపో కోసం 91 ఎకరాల వరకూ భూసేకరణ చేయాల్సి ఉంది. దీనిలో విజయవాడలో 30 ఎకరాల వరకూ సేకరించేందుకు ఇప్పటికే విధివిధానాలు సిద్ధం చేశారు. రెవెన్యూ వార్డు, సర్వే నంబర్లతో సహా విజయవాడలోని కీలకమైన ప్రాంతాల్లో ఎంత భూసేకరణ చేయాలో అధికారులు గుర్తించారు. రద్దీ ప్రాంతాల్లో భూసేకరణకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, తక్కువ విస్తీర్ణంలోనే మెట్రో స్టేషన్లను నిర్మించేందుకు ప్రతిపాదనలు రెడీ చేశారు. విజయవాడ పరిధిలోని 8, 9, 10, 11, 16 రెవెన్యూ వార్డుల్లోని 31కి పైగా సర్వే నంబర్ల పరిధిలో భూసేకరణ చేయాల్సి ఉంది.కృష్ణా జిల్లా పరిధిలో గ్రామీణ ప్రాంతాలు కావడంతో భూసేకరణకు పెద్దగా ఇబ్బందులు ఉండకపోవచ్చు. విజయవాడ దాటిన తర్వాత ఒకవైపు గన్నవరం, మరోవైపు పెనమలూరు వరకూ కృష్ణా జిల్లాలో భూసేకరణ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. మొదటి దశలో కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలో మొత్తం 34 స్టేషన్లు రానున్నాయి. ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని విజయవాడలో 20 మెట్రో స్టేషన్లు, కృష్ణాలో ఒకవైపు గన్నవరం, మరోవైపు పెనమలూరు వరకు 14 స్టేషన్లు రాబోతున్నాయి. విజయవాడలోని పీఎన్బీఎస్ వద్ద కలిసేలా రెండు రూట్లలో 38.40 కిలో మీటర్ల మెట్రో లైన్ వేయనున్నారు. మొత్తంగా విజయవాడ నగర వాసుల మెట్రో కల సాకారం అయ్యేలా పనులు వేగంగా జరుగుతున్నాయి.

# ప్రభుత్వ సర్వే నంబర్లతో.. భూముల రిజిస్ట్రేషన్లు ఎలా..?



హైదరాబాద్: గత ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్లు చేశారని ప్రస్తుత ప్రభుత్వం ఆరోపణలు చేస్తోంది. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో ప్రభుత్వ భూమి ఉన్న సర్వే నంబర్లను ప్రైవేట్ వెంచర్ నిర్వాహకులు తమ లేఅవుట్లలో చూపిస్తున్నారు. ఇది ఎలా సాధ్యం అయింది..? వాటిపై అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అనే ప్రశ్న తలెత్తుతోంది. ఇప్పటికే అడ్వాన్స్ డబ్బులు చెల్లించిన వారు తిరిగి డబ్బులను అడుగుతున్నారు. పోలీసులకు కూడా ఫిర్యాదు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూముల పరిరక్షణపై పెద్ద ఎత్తున చర్చలు సాగుతున్నాయి. ప్రభుత్వ సర్వే నంబర్లను ప్రైవేట్ వెంచర్లు తమ సొంత లేఅవుట్లలో చూపిస్తూ.. ప్లాట్లను విక్రయిస్తున్నారు. ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట రెవెన్యూ పరిధిలో ఇలాంటి సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అధికార యంత్రాంగం ఎందుకు ఈ అక్రమాలకు అడ్డు చెప్పడంలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ డెవలపర్లు అనుమతులు లేకుండానే విక్రయిస్తుండగా.. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం చేయడం పలు అనుమానాలకు దారి తీస్తోంది. ప్రజలు నమ్మకంతో కొనుగోలు చేసే స్థలాలు భవిష్యత్తులో సమస్యలకు దారి తీస్తాయనే భయం అలుముకుంది. ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన 'విజయ్ జేబీ ఇన్ఫ్రా (టెర్రా గ్రీన్ హిల్స్)' అనే సంస్థ..సర్వే నంబర్లు 17, 18లో లేఅవుట్‌ను చూపిస్తూ ప్లాట్లను విక్రయిస్తోంది. వెంచర్ బ్రోచర్లు ఈ సర్వే నంబర్లను చూయిస్తూ భారీగా ప్రకటనలను ఇస్తుంది. అయితే.. భూములు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండగా..ఇక్కడ ప్లాట్ల విక్రయాలు ఎలా జరుగుతున్నాయో అనేకమందికి అర్థంకావడం లేదు. ఇంకా.. లేఅవుట్‌కు అధికారిక అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయంపై స్పష్టత లేకపోవడం.. కొనుగోలుదారుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఇలా ప్రభుత్వ భూముల్లో వెంచర్‌లను ఏర్పాటు చేసి విక్రయించడం.. వాటిని కొనుగోలు చేసిన వారు భవిష్యత్తులో కోర్టుల చుట్టు తిరగాల్సిన పరిస్థితి నెలకుంటుందని నిపుణులు హెచ్చరి స్తున్నారు. గతంలో హెచ్ఎండీఏకు ఇదే వెంచర్ పై ఫిర్యాదులు వెళ్లాయి. వారు ఈ లేఅవుట్‌ను నిషేధిత జాబితాలో చేర్చారు. అయినప్పటికీ.. ప్రస్తుతం యజమాన్యం ఈ భూములను ఎలా విక్రయిస్తోందో తెలియని ప్రశ్న. సంబం ధిత అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమా..? అనే ప్రశ్నలు పెరుగుతు న్నాయి.ఇప్పటికే కొన్ని ప్లాట్లకు అడ్వాన్సులు చెల్లిం చిన కొనుగోలుదారులు అనుమతుల విషయం తెలుసుకుని వెనుకడుగు వేస్తున్నారు. డబ్బు తిరిగి ఇవ్వాలని కోరినా.. విక్రయదారుల నుంచి సరైన స్పందన రాకపోవ డంతో.. వారు పోలీసులకు ఫిర్యాదు చేసే వరకు పరిస్థితి దారితీసింది. అంతేగాక.. న్యాయపరమైన చర్యలు తీసుకునేం దుకు కూడా సిద్ధమవుతున్నారు. సదరు భూమిలో లావుని పట్టా పొందిన రైతులకు నోటీసులు జారీ చేసిన అధికారులు.. ఇదే సర్వే నంబర్లు ఉన్న స్థలాల్లో భారీ హోర్డింగ్ లతో ప్రకటనలు ఇస్తున్న వెంచర్ యజమాన్యంపై చర్యలకు వెనకాడుతున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ భూములను రక్షించేందుకు అధికారులు ముం దుకు వచ్చి.. అక్రమ లే అవుట్లకు బలి అయ్యే సాధా రణ ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్.. అప్పుడు మిస్సయింది, ఇప్పుడు దక్కింది..!



హైదరాబాద్: తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల జాతర కొనసాగుతోంది. మొన్నటివరకు పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి నడవగా.. ఇప్పుడు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. మార్చి 20న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండగా.. రాజకీయా పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించగా.. సంఖ్యా బలం ప్రకారం బీఆర్ఎస్‌కు ఒక స్థానం దక్కగా.. తమ అభ్యర్థిని ప్రకటించింది గులాబీ పార్టీ.తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి 20వ తేదీన జరగనుండగా.. రేపటి (మార్చి 10) తో నామినేషన్ ప్రక్రియ ముగుస్తోంది. ఈ నేపథ్యంలో.. పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. అసెంబ్లీలో సంఖ్యా బలాన్ని బట్టి అధికార కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ స్థానాలు, ప్రతిపక్ష బీఆర్ఎస్‌ను ఒక స్థానం దక్కనుంది. నాలుగు స్థానాల్లో తమ మిత్రపక్షమైన సీపీఐకి ఒక స్థానాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. తమ ముగ్గురు అభ్యర్థులను ప్రకటించింది. విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ పేర్లను కాంగ్రెస్ పార్టీ ప్రకటించగా.. సీపీఐ నుంచి చాడ వెంకటేశ్వర్ రెడ్డి పేరును ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా.. తాజాగా బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా.. దాసోజు శ్రవణ్‌ను గులాబీ పార్టీ ప్రకటించింది.అయితే.. ముందు నుంచి సత్యవతి రాథోడ్, దాసోజు శ్రవణ్ పేర్లు వినిపిస్తుండగా.. అందరూ అనుకున్నట్టుగానే దాసోజు శ్రవణ్ పేరును పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఈ మేరకు రేపు (మార్చి 10న) శ్రవణ్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. కాగా.. ఉద్యమకారునిగా ఉన్న దాసోజు శ్రవణ్.. ఇప్పటివరకు ఎలాంటి పదవి పొందకపోవటం గమనార్హం. గతంలో ఆయా పార్టీల్లో ఉన్న దాసోజు శ్రవణ్‌కు ఒకటీ అర అవకాశాలు తప్ప.. పెద్దగా అవకాశాలు రాలేదు. వచ్చిన ఆ ఒక్క అవకాశానికి అదృష్టం తోడవ్వకపోవటంతో.. గతంలో ఖైరతాబాద్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు దాసోజు శ్రవణ్.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో గులాబీ కండువా కప్పుకున్న దాసోజు శ్రవణ్‌కు.. పార్టీ అధిష్ఠానం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా సిఫారసు చేయగా.. అది పెద్ద చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం సిఫారసు చేసిన దాసోజు శ్రవణ్ పేరును అప్పట్లో గవర్నర్‌గా ఉన్న తమిళిసై సౌందరరాజన్ తిరస్కరించారు. దీంతో.. ఈ విషయం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై బీఆర్ఎస్ పార్టీ కోర్టును కూడా ఆశ్రయించింది.ఈ క్రమంలోనే.. బీఆర్ఎస్ అధికారం కోల్పోవటం, అటు తమిళిసై స్థానంలో ఇంకో గవర్నర్ రావటం జరిగిపోయాయి. కాగా.. ఇప్పుడు మరో అవకాశం రావటంతో.. అప్పుడు మిస్సయిందన్న సింపథీతోనో లేదా గతంలో ఇచ్చిన మాట మేరకో లేక ఆ స్థానానికి అర్హుడు అనో పార్టీ నాయకత్వం.. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ పేరును ప్రకటించింది. దీంతో.. ఉద్యమకారునిగా ప్రస్థానం మొదలుపెట్టిన దాసోజు శ్రవణ్.. ఇప్పుడు ఎమ్మెల్సీగా ఒక రాజకీయ పదవిని చేపట్టనున్నారు.

## ఆ ప్రాంత వాసులకు గుడ్ న్యూస్.. ఆంధ్రప్రదేశ్‌లో మరో రెండు గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాలు..



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతి, శ్రీకాకుళం జిల్లాల్లో గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాలపై సాంకేతిక, ఆర్థిక అధ్యయన నివేది కలు సిద్ధం చేయడానికి కన్సల్టెంట్ల నియామకానికి ఆంధ్ర ప్రదేశ్ ఎయిర్‌పోర్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ టెండర్లు పిలిచింది.

**టెండర్ల ప్రక్రియ ఇలా..**

ఆన్‌లైన్ టెండర్ల దాఖలుకు మార్చి 21 వరకు గడువు.మార్చి 24న సాంకేతిక బిడ్‌లు, 27న ఫైనాన్షియల్ బిడ్‌లు తెరవనున్నారు.అమరావతి విమానాశ్రయం నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని కన్సల్టెన్సీ సంస్థ సూచించాలి

**శ్రీకాకుళంలో ఎక్కడ ఎయిర్‌పోర్ట్?**

శ్రీకాకుళం జిల్లాలో నిర్మించబోయే విమానాశ్రయాన్ని ఈశాన్య దిశలో, శ్రీకాకుళం నగరానికి 70 కి.మీ. దూరంలో, సముద్రతీరానికి సమీపంలో నిర్మించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. గతంలోనూ కేంద్ర బృందం సభ్యులు మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లో భూములను పరిశీలించారు. కన్సల్టెన్సీ సంస్థలు ప్రతిపాదిత విమానాశ్రయాల నిర్మాణం, నిర్వహణను ప్రభావితం చేసే సాంకేతిక, ఆర్థిక అంశాలను గుర్తించాలి. పర్యావరణ మరియు సామాజిక ప్రభావ అధ్యయనాలు నిర్వహించాల్సిన బాధ్యత కూడా వాటిదే.

**ప్రాజెక్ట్ ప్రణాళిక**

విమానాశ్రయాల నిర్మాణానికి కాన్సెప్ట్ మాస్టర్ ప్లాన్, ఫైనాన్షియల్ మోడల్, ప్రాజెక్ట్ స్ట్రక్చర్లను సిద్ధం చేయాలి.ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం , జాయింట్ వెంచర్ వంటి విధానాల్లో ఏ మోడల్ అనుసరించాలనే అంశాలను విశ్లేషించాలి.నిర్మాణ వ్యయ అంచనా, రెవెన్యూ జనరేషన్ మోడల్స్ సిద్ధం చేయాలి

**మార్కెట్ డిమాండ్ సర్వే**

విమానాశ్రయాలున్న ప్రాంతాలను ఏవియేషన్ హబ్‌లుగా అభివృద్ధి చేయడంపై ప్రత్యేక అధ్యయనం చేయాలని ఏపీఏడీసీ సూచించింది. అలాగే, వైమానిక మరియు రక్షణ రంగ తయారీ పరిశ్రమల అభివృద్ధికి ఉన్న అవకాశాలను విశ్లేషించాలి.

**35 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక**

రాబోయే 35 ఏళ్ల ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాన్సెప్ట్ మాస్టర్ ప్లాన్ రూపొందించాలి.రన్‌వేలు, ట్యాక్సీవేలు ఎన్ని ఉండాలి, అవి ఎంత పొడవుండాలి అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలి.ఎయిర్‌క్రాఫ్ట్ పార్కింగ్ స్టాండ్లు, ప్యాసింజర్, కార్గో టెర్మినళ్ల రూపకల్పన వంటి అంశాలను ప్రణాళికలో పొందుపరచాలి.నాన్-ఏవియేషన్ రెవెన్యూ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.

**తొలగనున్న విమానయాన అంతరాలు**

ఈ రెండు ఎయిర్‌పోర్ట్‌లు పూర్తయితే ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన సేవలు మరింత విస్తరించి, వాణిజ్య, పరిశ్రమ లకు పెరుగుదల తథ్యం. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి.ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే రాష్ట్రానికి అంతర్జాతీయ విమానయాన రంగంలో ప్రముఖస్థానం దక్కే అవకాశం ఉంది.

# Ambati Rayudu Says PK Will Be CM Soon



Former cricketer, Ambati Rayudu had been turning active in Andhra Pradesh politics for the last few months. After a file period with YSR Congress before the election, he quickly joined Janasena party under the leadership of Pawan Kalyan.The latest statement from Rayudu regarding the Andhra Pradesh political situation is becoming a topic of discussion now and understandably so.Rayudu has stated that he would do everything in his power and capacity to lead the campaign for Pawan Kalyan to become the chief minister of Andhra Pradesh.The up and coming politician revealed that Kalyan is anyway destined to be the chief minister. “Kalyan garini meme CM cheskuntam.” These were the exact words of Rayudu and he was fairly straightforward with the same.Rayudu stated that Kalyan is the real big deal in Andhra Pradesh politics and commented that the JSP president has all the right ingredients to be the next chief minister sooner than later.While the NDA alliance in Andhra Pradesh has collectively decided that Chandrababu is the designated chief minister of the state, this statement from Rayudu has become a topic of conversation now. He had a pretty straight aspiration with the same.Even Kalyan himself said he is comfortable to have Chandrababu as the CM as he made his intention clear that he has no sight on the CM chair. But it appears that people like Ambati Rayudu are ambitious about the prospect and they want to make him the CM sooner than later.

# Stay Vigilant: The Crucial Warning Against Immigration Scams

An incident surfaced on social media where an individual narrated how a lawyer purportedly promised to secure a Green Card for an undocumented immigrant for a hefty fee of $50,000, despite an overstay of a tourist visa spanning 20 years. This claim raises eyebrows, especially when taking into account the stringent immigration policies currently in place in the United States. With the legal avenues for achieving lawful status being incredibly narrow, mostly restricted to marrying an American citizen or falling under an exceptional category, this offer seems implausible at best.The situation has sparked a wave of skepticism among netizens, with many suggesting that this proposition is likely a deceitful scheme targeting immigrants desperate for a resolution to their precarious status in the country. The skepticism is further justified by accounts of individuals who have been led astray by similar promises. One recounted tale involved a friend who, after paying a significant amount of money to a lawyer for immigration help, ended up arrested and deported in a matter of months. It was even suggested to them to evade the authorities after posting bail.These alarming narratives serve as a cautionary tale for those navigating the complex landscape of immigration law. The advice circulating among concerned citizens is to approach such too-good-to-be-true offers with utmost caution. Seeking second opinions from various experts is encouraged to avoid falling prey to potential scams. The consensus is clear: if an offer regarding legal status appears suspiciously favorable, it's wise to steer clear and consider it a red flag.By shedding light on these dubious practices, the conversation highlights the importance of diligence and skepticism when dealing with immigration matters.

# Search Intensifies for Missing Student Sudiksha Konanki in Dominican Republic

The search for Sudiksha Konanki, a 20-year-old student with Indian roots who vanished during a spring break trip in the Dominican Republic, has mobilized authorities. Last seen in the popular vacation destination of Punta Cana, Konanki's disappearance has raised concerns since she was reported missing last Thursday. The University of Pittsburgh student was enjoying a getaway with peers when she mysteriously went missing after being spotted walking on the beach. Despite concerted efforts, there has been no sign of her since that day.Local law enforcement, along with the student's university, are actively involved in the quest to locate her. The Loudoun County Sheriff's Office acknowledged being informed about the missing student, emphasizing that she was part of a group visiting Punta Cana. The search operation, spearheaded by the Dominican Republic's Defensa Civil, a search and rescue team, initiated their efforts on Saturday evening. However, due to unspecified reasons, the search was paused at 8 PM, with plans to continue the following Sunday.

Detailed Description of Missing Student and University's Response

A detailed missing person's poster provides vital information about Konanki, noting her height at 5 feet 3 inches, with black hair and brown eyes, last seen wearing a brown bikini, large round earrings, and distinctive jewelry, including a metal designer anklet and various bracelets. The University of Pittsburgh has expressed its concern and solidarity with the ongoing search efforts. "University officials are in contact with Sudiksha Konanki's family as well as authorities in Loudoun County, Virginia, and we have offered our full support in their efforts to find her and bring her home safely," stated Jared Stonesifer, a spokesperson for the university. This commitment highlights the community's hope to ensure Konanki's safe return.Konanki, who is anticipated to graduate in 2026 from the University of Pittsburgh, enjoyed a promising academic journey, previously attending Thomas Jefferson High School for Science and Technology in Alexandria, Virginia. Although her major at the university is currently undisclosed, the focus remains firmly on her wellbeing and safe recovery. The collective efforts of local authorities, the university, and the community underscore the urgency and concern for her whereabouts.In conclusion, the disappearance of Sudiksha Konanki has united various entities in their search and hope for her safe return. The details surrounding her last known moments and description have been widely disseminated, aiming to aid in her discovery. As the search continues, the commitment of the University of Pittsburgh, along with local and international authorities, provides a glimmer of hope in an otherwise distressing situation.

# Ashok Leyland to Launch Vehicle Facility in Mallavalli, Boosting Industrial Growth



Ashok Leyland is gearing up to launch its vehicle body building facility in the Mallavalli Industrial Estate, situated in Krishna district, on the upcoming 19th, marking a pivotal moment for the region's industrial expansion. This event marks the culmination of efforts to overcome the delays that plagued the project's completion, which were primarily attributed to administrative obstacles encountered during the tenure of the prior government.The establishment of this unit, sprawling over 75 acres, began between 2014 and 2019, reaching nearly 80% completion before encountering a standstill. The transition of government in 2019 introduced a spike in land prices and bureaucratic hurdles, prompting Ashok Leyland to suspend its operations temporarily. Nonetheless, the advent of a new coalition government has reignited momentum to get stalled industrial ventures within the Mallavalli Industrial Corridor back on track.Yarlagadda Venkata Rao, a local TDP MLA, played an instrumental role in persuading Ashok Leyland to recommence its project. The proactive involvement of the TDP government in engaging with the industrial sector has been pivotal in restoring investor confidence and enticing investments back into the area.The launch of Ashok Leyland's unit is anticipated to create an abundance of job opportunities, thereby invigorating the industrial framework in the Krishna district. The Mallavalli Industrial Corridor, originally established on 1,400 acres during the tenure of the TDP government, encountered several challenges under the administration of YS Jagan Mohan Reddy. However, the current government is committed to rejuvenating the corridor and fostering industrial development in the region

# Public Urination Incident in Pune Sparks Debate on Sanitation Challenges



In a recent incident that has reignited discussions about India's public sanitation challenges, a video showcasing a man urinating in public at a Pune traffic junction has quickly spread across social media platforms. The man, identified as Gaurav Ahuja, was filmed stepping out of his BMW to relieve himself, an act that sparked widespread outrage. Following the uproar, Ahuja released a video apologizing to the people of Pune, the state of Maharashtra, and Deputy Chief Minister Eknath Shinde, asking for their forgiveness.The viral incident in Pune is not an isolated one but highlights a broader issue of public urination, open defecation, and unsanitary habits persisting across the country. Despite the government's efforts through initiatives like the Swachh Bharat Abhiyan aimed at enhancing cleanliness, India continues to battle with maintaining public hygiene standards. This problem is accentuated by the lack of adequate public toilets, poor enforcement of sanitation laws, and a prevailing indifference towards public cleanliness.What is particularly striking about this case is its occurrence in Pune, a city known for its urban prosperity. The fact that an individual who owns a luxury vehicle like a BMW disregards basic public decency raises questions about the collective mindset towards cleanliness and civic responsibility. This incident underscores not only personal failings but also points to larger systemic inadequacies that allow such behaviors to persist.Ahuja's commitment to never repeating the act might appear genuine, yet it begs a larger question: Can India overcome these recurrent episodes of public indecency, or will they continue to embarrassingly underscore the nation's struggle with sanitation? The embarrassment caused by such incidents extends beyond individuals, highlighting a national issue that requires urgent and collective action .Following the incident, it was reported that Ahuja found himself in police custody. This development suggests a step towards addressing such public offenses more seriously, yet it remains to be seen how effective these measures will be in instigating a change in public behavior towards hygiene and sanitation.Ultimately, improving India's sanitation and hygiene standards is a complex challenge that goes beyond individual actions. It necessitates a concerted effort from the government, communities, and every citizen to foster a culture that prioritizes public cleanliness and respects civic laws. Only through this collective commitment can India hope to see a decline in such unsavory incidents, paving the way for a cleaner, more responsible society.

# Tariff Strategy Amid Economic Uncertainty



US
President Donald Trump has recently addressed concerns regarding the potential for a recession in the United States, firmly stating his opposition to such forecasts. His remarks arrive at a time when his administration's policies, particularly the imposition of tariffs on several countries, have stirred economic uncertainty. Critics argue that these tariffs may lead to inflation and, ultimately, a recession. However, Trump remains steadfast in his approach, advocating for reciprocal tariffs starting from April 2nd. He insists that any tariffs levied against the US will be met with equivalent measures, aiming to ensure a fair trading environment.During an interview with Fox News, Trump elaborated on his economic strategy, emphasizing efforts to rejuvenate the American economy through a series of reforms. Despite acknowledging the sizable challenge, he expressed optimism about bringing prosperity back to the country. The President's perspective comes in light of widespread speculation regarding a possible economic downturn by 2025. Yet, he dismisses these predictions, choosing instead to focus on his administration's ongoing efforts to implement significant changes.The introduction of heavy tariffs on countries like Mexico, Canada, and China underscores Trump's aggressive trade stance. He has signaled intentions to extend these reciprocal tariffs to more nations from April 2nd onwards. This decision has not been without consequence, as it contributed to a sizable downturn in US markets last week. The broader implications of these tariffs, including potential price hikes and layoffs in the public sector, have raised alarms about the economy's direction. Consumption within the US is witnessing a decline due to inflation, exacerbating fears of further economic instability .Economic experts are closely monitoring the situation, with some predicting a deceleration in growth to 2.4% in the first quarter of the year. The combination of increased tariffs, rising prices, and sector-specific layoffs contributes to a climate of economic uncertainty. Amid these challenges, Trump's administration remains committed to its policy of imposing reciprocal tariffs, aiming to negotiate more favorable terms for the United States on the global stage.In conclusion, President Trump's rejection of recession forecasts reflects a broader strategy to reshape America's economic landscape. Despite facing criticism for his tariff policies, he appears unwavering in his belief that these measures will ultimately benefit the nation. As the debate over the potential economic fallout continues, the coming months will be critical in determining the effectiveness of Trump's approach to international trade and economic reform.

# Vanuatu Revokes Lalit Modi's Citizenship Amid Legal Controversy



Vanuatu Prime Minister Jotham Napat has made a decision to revoke the Vanuatu citizenship of Lalit Modi, the architect behind the Indian Premier League (IPL), one of the wealthiest cricket leagues globally. Modi, who has been living in London to escape legal action in India, allegedly acquired a Golden Passport from Vanuatu, indicating plans to move to the Pacific island. The Prime Minister directed the Citizenship Commission to proceed with the cancellation of Modi's citizenship, highlighting concerns over the legitimacy of his reasons for obtaining it."All standard background checks, including Interpol screenings conducted at the time of application, revealed no criminal charges against Lalit Modi. However, we are aware that Indian authorities have made two requests to Interpol in the last 24 hours to issue a warning notice against him. However, Interpol rejected their requests due to lack of sufficient evidence. There must be legitimate reasons for obtaining Vanuatu citizenship. It appears he has taken Vanuatu citizenship to avoid investigations in his home country. Since the reasons he presented were not legally valid, we have decided to revoke Lalit's citizenship," the Vanuatu Prime Minister stated.In response to acquiring citizenship in Vanuatu, Modi took steps to relinquish his Indian passport by applying at the Indian embassy in London. The Ministry of External Affairs is in the process of evaluating his application following standard protocols. This comes as Modi faces accusations of embezzling substantial sums during his tenure at the IPL, leading him to seek refuge in London for over a decade to evade prosecution by Indian authorities. India continues its efforts to extradite him, underscoring the gravity of the charges against him.Modi's interest in Vanuatu may stem from the nation's favorable business environment and tax policies. Vanuatu has emerged as an appealing destination for business registration and income generation from foreign sources due to the absence of gift, estate, and income taxes, including on international earnings and long-term profits. Additionally, the country is evolving into a hub for cryptocurrency, further attracting individuals engaged in various business ventures, such as stock trading and real estate.As this situation unfolds, it's clear that Modi's attempt to navigate legal challenges by acquiring citizenship in Vanuatu has been thwarted. The revocation of his Vanuatu citizenship marks a significant setback, complicating his efforts to avoid legal scrutiny in India. With the Indian government continuing its legal pursuit, Modi's future remains uncertain as he confronts the repercussions of his alleged misconduct while at the helm of the IPL.

# YCP MLA's Controversial Tweet Linking Cricket Win to Politics Sparks Backlash

Last night's Champions Trophy victory by Team India, their first in 12 years, has sparked nationwide celebrations. Amidst this joyous occasion, the YSR Congress Party (YCP) is looking to capitalize on the moment to enhance its public image. YCP's Yerragondapalem MLA, T Chandrasekhar, made a notable comparison between the cricket team's win and his party's political strategy. He highlighted how India's win, achieved without forming alliances and solely by the performance of its 11 players, has made over 100 crore Indians proud. Chandrasekhar's tweet, “Evari pothu lekunda India 11 members tho nijayathi ga cup gelichindi. 4 years tharvatha AP lo idey repeat avtundi," suggests a parallel between India's standalone win and YCP's aim for a similar triumph in Andhra Pradesh, hinting at their current number of MLA seats.However, this attempt to draw parallels between sports and politics and boost the morale of his party cadres did not go as planned for the YCP MLA. His tweet received backlash and became




the subject of ridicule. Critics pointed out the flawed comparison, noting that sports competitions like cricket do not involve political alliances or strategies akin to those in elections. One user humorously remarked that Team India did not aim for a 'Why not 175' but was content with its 11 players, poking fun at the political aspiration implied by Chandrasekhar. Another person criticized the MLA for not understanding the difference between cricket and politics, highlighting the inappropriateness of comparing a sporting victory to electoral success.The reaction to Chandrasekhar's tweet showcases the sensitivity of drawing analogies between sports achievements and political aspirations. While the intention might have been to inspire and unite the party cadres under the banner of a recent national triumph, the execution faltered, leading to widespread mockery instead of admiration. This incident serves as a reminder of the complex relationship between sports and politics and how attempts to link the two can sometimes lead to unintended consequences.Despite the YCP MLA's controversial tweet, the nation continues to bask in the glory of Team India's Champions Trophy win. The victory is a source of pride for millions of Indians, transcending the realms of politics. It stands as a testament to the team's hard work, unity, and dedication to their sport. As India celebrates this historic achievement, the focus remains on the players and their remarkable journey to victory, overshadowing any attempts to politicize their success.In essence, while the YCP MLA's tweet aimed to rally his party by drawing an analogy with Team India's win, it ultimately led to criticism and mockery, serving as a clear example of the challenges in conflating sports triumphs with political narratives.

# India Wins CT2025: BJP Trolls Congress MP



.....It is already known that a Congress MP created a huge controversy after seeing Rohit Sharma is not fully fit to be the captain of the Indian national cricket team. The shocking thing about this statement is that it was made right in between the champions trophy while Rohit and his men were fighting for the nation’s pride.After this statement became a huge controversy in the political circles, it quickly transpired into a political war between BJP and Congress.The BJP leader kept commenting that the Congress is jealous with the performance of the Indian team in champions trophy, and that is the reason why they made such derogatory remark against Rohit Sharma, who is the captain of the side.And now this political warfare has reached a new height after the tremendous victory of India in the champions trophy. The BJP ecosystem has taken this occ asion to again troll and mock the Congress MP who made this untoward remark about the fitness of Rohit Sharma.BJP has shared a new video of Rohit Sharma and they’ve taken a dig at Congress and its loudmouth MP through the same. The context of video is that Rohit Sharma says who do you think is unfit? If anything, I am super fit. The famous Pushpa template has been used for this video and it is now going viral on social media.Well, it appears that BJP and Cong ress which are often crossroads about every public policy, making decision taken in this country have now found a new topic and this is regarding the Indian cricket team.The fact that Rohit Sharma has somehow found his way in the middle of a heated political debate between BJP and Congress is catching the attention on social media.










# రోహిత్, రాహుల్ కాదు.. అతని వల్లే టీమిండియా గెలిచింది!



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా విజేతగా నిలిచింది. అద్వితీయమైన ప్రదర్శనతో పూర్తి ఆధిపత్యం చెలాయించి విశ్వవిజేతగా నిలిచింది. ఓటమెరుగని జట్టుగా మూడో సారి ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. ఆఖరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో స్పిన్నర్లతో పాటు రోహిత్ శర్మ(83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 76) భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. దాంతో రోహిత్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. అతనితో పాటు చివర్లో కీలక ఇన్నింగ్స్ ఆడిన కేఎల్ రాహుల్‌పై ప్రశంసల జల్లు కురుస్తోంది.అయితే ఈ ఇద్దరి కంటే శ్రేయస్ అయ్యర్ అద్భుత బ్యాటింగే టీమిండియా విజయానికి ప్రధాన కారణమని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. పవర్ ప్లేలోనే రోహిత్ శర్మ పరుగులు చేశాడని, కానీ శ్రేయస్ అయ్యర్ తీవ్ర ఒత్తిడిలో బ్యాటింగ్ చేశాడని గుర్తు చేస్తున్నారు. వరుసగా శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఔటైన తర్వాత.. అక్షర్ పటేల్‌తో కలిసి జట్టును విజయం దిశగా నడిపించాడని గుర్తు చేస్తున్నారు. అక్షర్ పటేల్‌తో కలిసి నాలుగో వికెట్‌కు అయ్యర్ నమోదు చేసిన 61 పరుగుల భాగస్వామ్యం చాలా కీలకమని కూడా అభిప్రాయపడుతున్నారు .శ్రేయస్ అయ్యరే ఈ భాగస్వామ్యం నెలకొల్పకుండా ఔటయ్యుంటే ఫలితం మరోలా ఉండేదని కామెంట్ చేస్తున్నారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కూడా శ్రేయస్ అయ్యర్‌కే ఇవ్వాలని సూచిస్తున్నారు. ఈ మ్యాచ్‌లోనే కాకుండా ఈ టోర్నీ అసాంతం అతను అద్భుత ప్రదర్శన కనబర్చాడని కొనియాడుతున్నారు. రోహిత్, కేఎల్ రాహుల్ పాత్ర కీలకమే అయినా.. ఈ ఇద్దరి కంటే అయ్యర్ ఆడిన ఇన్నింగ్స్ గొప్పదని అభిప్రాయపడుతున్నారు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 251 పరుగులు చేసింది. మైకేల్ బ్రేస్‌వెల్(40 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 నాటౌట్), డారిల్ మిచెల్(101 బంతుల్లో 3 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(2/45), కుల్దీప్ యాదవ్(2/40) రెండేసి వికెట్లు తీయగా... మహమ్మద్ షమీ(1/74), రవీంద్ర జడేజా(1/30) తలో వికెట్ పడగొట్టారు.అనంతరం భారత్ 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 254 పరుగులు చేసి గెలుపొందింది. రోహిత్ శర్మ(83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో) శతకం చేజార్చుకోగా.. శ్రేయస్ అయ్యర్(62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48) హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. కేఎల్ రాహుల్(33 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 34 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్ (2/46), మైకేల్ బ్రేస్‌వెల్(2/28) రెండేసి వికెట్లు తీయగా.. రచిన్ రవీంద్ర, కైల్ జెమీసన్ చెరో వికెట్ పడగొట్టాడు.

# వారి వల్లే టైటిల్ గెలిచాం: రోహిత్ శర్మ

స్పిన్నర్ల అసాధారణ ప్రదర్శనతోనే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టైటిల్ గెలిచామని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం జరిగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి విశ్వవిజేతగా నిలిచింది. ముచ్చటగా మూడో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. కెప్టెన్‌గా రోహిత్ శర్మ వరుసగా రెండో ఐసీసీ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన రోహిత్ శర్మ.. మైదానానికి వచ్చిన ప్రేక్షకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు. 'మాకు మద్దతు తెలిపేందుకు మైదానానికి వచ్చిన ప్రతీ ఒక్కరిని నేను అభినందించాలను కుంటున్నా. ఈ మ్యాచ్‌కు భారీ ఎత్తున ప్రేక్షకులు రావడం అద్భుతం. ఇదేం మా హోమ్ గ్రౌండ్ కాదు. కానీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై హోమ్ గ్రౌండ్‌లా మార్చారు. భారీ సంఖ్యలో మా ఆటను చూసేందుకు ప్రేక్షకులు రావడం.. వారంతా సంతోషించేలా ఫలితం దక్కడం సంతృప్తినిచ్చింది.ఈ ఒక్క మ్యాచే కాదు.. ఈ టోర్నీ ఆసాంతం మా స్పిన్నర్లు అద్భుత ప్రదర్శన కనబర్చారు. ఈ తరహా పిచ్‌పై ఆడుతున్నప్పుడు స్పిన్నర్లపై భారీ అంచనాలు ఉంటాయి. కానీ మా స్పిన్నర్లు ఏ మాత్రం నిరాశపర్చలేదు. ఈ తరహా పిచ్‌లపై మా స్పిన్నర్ల బలాలను అర్థం చేసుకొని అడ్వాంటేజ్‌గా వాడుకున్నాం. ఈ టోర్నీ ఆసాంతం మేం నిలకడగా బౌలింగ్ చేశాం.కేఎల్ రాహుల్ మానసికంగా దృఢమైన వ్యక్తి. ఒత్తిడిని ఏ మాత్రం దరిచేరనివ్వడు. అందుకే అతన్ని మేం మిడిలార్డర్‌లో ఆడించాం. ప్రశాంతంగా ఉంటై సరైన షాట్స్ మాత్రమే ఆడుతాడు. అంతేకాకుండా సహచర ఆటగాళ్లు స్వేచ్ఛగా ఆడేలా అండగా నిలుస్తాడు. ఉదాహారణకు హార్దిక్ పాండ్యా ఆడిన భారీ షాట్లే. రాహులే కాదు ఈ టోర్నీలో మా బ్యాటర్లంతా అద్భుత ప్రదర్శన కనర్చారు. వరుణ్ చక్రవర్తిలో ఏదో వైవిధ్యం ఉంది. ఈ తరహా పిచ్‌పై బ్యాటర్లకు అతను డేంజరస్‌గా మారుతాడు. అతనిపై ఎదురుదాడికి దిగాలనే ప్రయత్నంలో ఔటవుతారు.ఈ ఆలోచనతోనే అతన్ని జట్టులోకి తీసుకున్నాం. ఆరంభంలో అవకాశం ఇవ్వలేదు. కానీ న్యూజిలాండ్‌తో ఐదు వికెట్ల ఘనత అందుకున్నప్పుడు.. అతని సామర్థ్యం మాకు అర్థమైంది. ఆ ప్రదర్శనతోనే అతన్ని జట్టులో కొనసాగించాం. అతని బౌలింగ్‌లో గొప్ప క్వాలిటీ ఉంది. అదృష్టవశాత్తు అది మాకు ఉపయోగపడింది. సపోర్ట్ స్టాఫ్ మద్దతు అద్భుతం. జట్టు విజయంలో వారి పాత్ర కీలకం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 251 పరుగులు చేసింది. మైకేల్ బ్రేస్‌వెల్(40 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 నాటౌట్), డారిల్ మిచెల్(101 బంతుల్లో 3 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(2/45), కుల్దీప్ యాదవ్(2/40) రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ(1/74), రవీంద్ర జడేజా(1/30) తలో వికెట్ పడగొట్టారు.

# పుష్ప 2 కావేరి.. చీరలో అందాల మెరుపులా..



'పుష్ప 2' సినిమా విజయం సాధించడంతో అందులోని ప్రతి పాత్రకు ప్రత్యేకమైన గుర్తింపు వచ్చింది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో రూపొందిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ హిట్ గా నిలిచింది. ఇందులో 'కావేరి' పాత్రలో నటించిన పావని కరణం ఎంతో గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ తన ఫోటోషూట్‌లతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. ఎప్పుడూ సింపుల్ లుక్‌లో కనిపించే పావని, తాజాగా స్టైలిష్ ట్రెడిషనల్ లుక్‌లో మెరిసిపోతూ కుర్రాళ్ల గుండెల్లో దడ పుట్టిస్తోంది.సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే పావని, తాజాగా గోల్డెన్ శారీలో దిగిన ఫోటోలను షేర్ చేసింది. ప్రాముఖ్యమైన అవార్డు షో కోసం స్టైలింగ్ అన్ని స్వయంగా చేసుకున్నానని తెలిపింది. ఆమె కర్లీ హెయిర్, మినిమల్ మేకప్, జ్యువెలరీతో ఓ రాయల్టీ ఫీల్‌ను తీసుకువచ్చింది. సింప్లిసిటీ లో ఉండే అందాన్ని మరోసారి నిరూపించిన ఈ లుక్స్, నెటిజన్లను మాయ చేస్తున్నాయి. స్కెట్ లైట్స్ లో ఆమె ఫోజ్ చేసిన ఫోటోలు హాట్ టాపిక్ గా మారాయి.పావని కరణం కెరీర్ విషయానికొస్తే, ఆమె 'పరేషాన్' సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. "సమోసా తింటావా శిరీష?" అనే డైలాగ్ ఎంత పాపులర్ అయిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. చిన్నా చితకా సినిమాల్లో నటించిన ఈ అమ్మడు, 'పుష్ప 2'లో కీలక పాత్ర పోషించడం ఆమె కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ అయ్యింది. పుష్ప రాజ్ అన్నయ్య కూతురుగా 'కావేరి' పాత్రలో నటించి ప్రేక్షకుల మనసులు దోచుకుంది. ఆ సినిమాలో తన నటన ఎంత బలమైనదో ఇప్పుడు ఈ ఫోటోషూట్‌లోనూ తన గ్లామర్‌తో మరోసారి నిరూపిస్తోంది.సాధారణంగా నటీనటులు వెస్టన్ లుక్స్‌లో హాట్ ఫోటోషూట్‌లు చేస్తుంటారు. కానీ పావని ట్రెడిషనల్ లుక్‌లోనూ అందాన్ని చాటుకోవచ్చు అని ప్రూవ్ చేసింది. ఎప్పుడూ మోడరన్ లుక్‌లో కాకుండా, సింప్లిసిటీ లోనూ ఎంత అద్భుతంగా మెరిసిపోవచ్చో ఈ ఫోటోలు చెబుతున్నాయి. అంతే కాకుండా అవార్డును పట్టుకుని ఇచ్చిన పోజులు ఆమె కెరీర్ టర్నింగ్ పాయింట్ లా నిలిచేలా ఉన్నాయి. త్వరలో పావని మరిన్ని వెబ్ సిరీస్‌లు, సినిమాల్లో నటించే అవకాశం ఉందని టాక్ నడుస్తోంది.

# శ్రీకాంత్ ఓదెల కొత్త ప్రయోగం.. నిజమైన కథగా 'గులాబీ'

'దసరా' సినిమాతో తనదైన ముద్ర వేసిన దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మరో కొత్త ప్రయోగానికి సిద్ధమయ్యాడు. ప్రస్తుతం నాని ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' సినిమాను డైరెక్ట్ చేస్తూనే, ఆయన నిర్మాతగా అడుగుపెట్టాడు. 'సమ్మక్క సారక్క క్రియేషన్స్' పేరుతో ఓ కొత్త నిర్మాణ సంస్థను స్థాపించి, టాలెంటెడ్ టీం తో కలిసి కొత్త ప్రయత్నం చేస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్‌ను ఆయనతో పాటు అనురాగ్ రెడ్డి, శరత్ చంద్రల 'చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్' కలిసి నిర్మించనున్నాయి.ఈ చిత్రానికి 'అల్ అమీనా జారియా రుక్సానా'స్ గులాబీ' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ టైటిల్‌ను అనౌన్స్ చేయడానికి ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. పోస్టర్‌లో నల్ల చీర కట్టిన ఓ యువతి సరిహద్దు ప్రాంతంలో నడుస్తూ ఉండగా, చుట్టూ ఎర్ర గులాబీలు కురుస్తున్నట్టు చూపించారు. ఈ మిస్టీరియస్ లుక్ సినిమా కథపై క్యూరియాసిటీని పెంచేలా ఉంది.ఈ ప్రేమ కథ 2009లో జరిగిన నిజమైన సంఘటనల ఆధారంగా తెరకెక్కనుంది. గోదావరిఖని ప్రాంతంలో ఒక యువతి తాను ప్రేమించిన వ్యక్తిని ఎలా ప్రేమించిందో, ఆ ప్రేమ ఎంత తీవ్రంగా ఉంది అనే కోణంలో ఈ చిత్రం తెరకెక్కించనున్నారు. ఇది యధార్థ సంఘటనల ఆధారంగా రాసిన కథ కావడంతో, సినిమా ఎమోషనల్ కనెక్ట్ చాలా బలంగా ఉంటుందని అంటున్నారు.ఈ సినిమాకు డైరెక్టర్‌గా చేతన్ బండి వ్యవహరిస్తున్నాడు. శ్రీకాంత్ ఓదెల కథను అందించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు కూడా చూసుకుంటుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు పెరిగాయి. ఇప్పటికే 'దసరా' సినిమాతో తన కథన శైలిని నిరూపించుకున్న శ్రీకాంత్, ఇప్పుడు కొత్త కథతో మరో ఆసక్తికరమైన లవ్ స్టోరీకి బాహుళ్యాన్ని ఇచ్చినట్లు కనిపిస్తోంది.ప్రస్తుతం ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉంది. టీమ్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తోంది. త్వరలోనే ప్రధాన తారాగణం మరియు సాంకేతిక బృందం వివరాలను మేకర్స్ అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ ప్రేమకథలో ఎలాంటి ఎమోషనల్ లేయర్స్ ఉంటాయో, అది ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి. కొత్త కథలతో ప్రేక్షకుల్ని మెప్పించడంలో ముందుండే చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్, శ్రీకాంత్ ఓదెల నిర్మాణ భాగస్వామ్యం కావడంతో ఈ ప్రాజెక్ట్ పై భారీగా అంచనాలు ఉన్నాయి. ప్రత్యేకంగా గోదావరిఖని నేపథ్యంలో ఈ సినిమా ఉండబోతుందని, ఇందులో ప్రేమ, సంఘర్షణ, భావోద్వేగాలు ప్రధానంగా నడిపించబోతున్నాయని అంటున్నారు. మరి ఈ కథ ప్రేక్షకులను ఎంతవరకు ఆకట్టుకుంటుందో వేచి చూడాలి.




# 'జాట్' విలన్.. టీజర్ కంటే పోస్టరే అతి క్రూరంగా...




బాలీవుడ్ స్టార్ సన్నీ డియోల్, టాలీవుడ్ మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబోలో తెరకెక్కుతున్న పవర్‌ఫుల్ యాక్షన్ మూవీ జాట్ భారీ అంచనాల మధ్య తెరకెక్కుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే మంచి బజ్ ఏర్పడింది. కచ్చితమైన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాకు ఎస్. తమన్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, టీజర్ సినిమాపై హైప్ పెంచగా, తాజాగా రణ్‌దీప్ హుడా లుక్ మాత్రం అందరికీ షాక్ ఇచ్చేలా ఉంది.అతని ఇంట్రో టీజర్ కంటే కూడా పోస్టర్ అతి క్రూరంగా ఉండడం వైరల్ అవుతోంది. బాలీవుడ్ విలక్షణ నటుడు రణ్‌దీప్ హుడా ఇప్పటివరకు చేసిన క్యారెక్టర్ కంటే కూడా ఇది కీలక పాత్ర అని మేకర్స్ ఇటీవలే ప్రకటించారు. అయితే ఆయన పాత్ర సాధారణంగా ఉండదని, ఫుల్ లెంగ్త్ పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో అదిరిపోయేలా కనిపిస్తారని చెప్పేలా తాజా అప్డేట్ వదిలారు. మాస్ ఇంటెన్సిటీతో నిండిన ఈ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.మరీ ముఖ్యంగా పోస్టర్‌లో రణ్‌దీప్ హుడా బీడీ తాగుతూ, అతని చేతిలో ఓ మొండెం ఉండేలా చూపించడం సినిమాపై మరింత మిస్టరీ పెంచుతోంది. పోస్టర్ చూస్తుంటే.. రణ్‌దీప్ హుడా పాత్ర పూర్తిగా క్రూరంగా, ఇంటెన్స్ టోన్‌లో ఉండబోతోందని స్పష్టమవుతోంది. ఒంటిమీద షర్ట్ లేకుండా కేవలం లుంగీలో ఓ పెద్ద కుర్చీలో హుందాగా కూర్చొని ఉన్న లుక్ చూస్తేనే ఎంత భయానకమైన పాత్రలో ఉన్నాడో అర్థమవుతోంది.అతని చేతిలో ఉన్న మొండెం, పోస్టర్ టోన్ మాత్రం సినిమాలో హారర్ యాక్షన్ మిక్స్ కాన్సెప్ట్ ఉందేమో అనే అనుమానాలు కూడా రేకెత్తిస్తున్నాయి. మేకర్స్ కూడా "జాట్ ప్రపంచం నుండి భయంకరమైన రణతుంగగా రణ్‌దీప్ హుడాను పరిచయం చేస్తున్నాము" అంటూ ఈ లుక్‌కి మరింత ఆసక్తిని పెంచారు. ఇప్పటికే వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కసాండ్రా కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాలో రణ్‌దీప్ హుడా పాత్ర మరింత ప్రత్యేకంగా ఉంటుందని తెలుస్తోంది.గోపీచంద్ మలినేని గత చిత్రాల కంటే ఇది పూర్తి స్థాయి డిఫరెంట్ మాస్ యాక్షన్ సినిమాగా రూపొందుతోందని టాక్. ఈ చిత్రానికి సంబంధించి మరిన్ని అప్డేట్స్ రాబోతున్నాయనీ, మిగతా క్యారెక్టర్స్ గ్లింప్స్ కూడా త్వరలో వదులుతామని మేకర్స్ హింట్ ఇచ్చారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. బాలీవుడ్ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని మైత్రీ మూవీ మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను భారీ స్థాయిలో తెరకెక్కిస్తోంది. సన్నీ డియోల్ రీ ఎంట్రీ మూవీగా ఉండబోతున్న జాట్, యాక్షన్ మాస్ ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకునేలా ఉండబోతుందని ఇప్పటివరకు రిలీజ్ అయిన కంటెంట్ ఆధారంగా అర్థమవుతోంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM